నెహ్రూ బాల పుస్తకాలయం

మన వార్తాపత్రికల కథ

చంచల్ సర్కార్

అనువాదం

కె. గోదావరి శర్మ





నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా

Registered No. M 1092

ఆంధ్రపత్రిక

ప్రతిదినము ప్రకటింపఁబడును.

VOL. I

No 4.

अमृतांजन.



ISBN 81-237-1422-X

ప్రథమ ముద్రణ 1996 (శక 1917)

© చంచల్ సర్కార్, 1986

కృతజ్ఞతలు:
ది హిందూ, పే 38-39, 40-41, 43-44,
ది స్టేట్స్‌మన్, పే 32-33, 35-36, 37

తెలుగు అనువాదం © నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా, 1996

The Story of our Newspapers *(Telugu)*

రూ.7.50

డైరెక్టర్, నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా, ఎ-5, గ్రీన్ పార్క్, న్యూఢిల్లీ - 110016 ద్వారా ప్రచురింపబడినది.

1. మన వార్తా పత్రికల కథ

దబ్బున ఏదో పడినట్టు చప్పుడైతే, మెలకువ వస్తుంది నీకు. ఉదయాన్నే పేపరు కుర్రాడు దినపత్రికల కట్ట లెటర్ బాక్సు కన్నంలోంచి తోసెయ్యడమో, మూడో అంతస్థు బాల్కనీలోకి విసిరెయ్యడమో చేసిఉంటాడు. సాధారణంగా ఉత్సాహకరమైన దినచర్యకి అదే మొదలు. నీ స్కూల్ బస్‌కి టైము అయిపోతుందని ఓ పక్క మీ అమ్మా నాన్నా తొందరపెడుతూ ఉంటే, నువ్వేమో గబగబా వింబుల్డన్ ఫలితాలో, రోవర్స్ కప్ ఆట వివరాలో చూసెయ్యాలని ప్రయత్నిస్తూ ఉంటావు. ఈ లోగా వాళ్ళేమో పార్లమెంటులో ప్రధానమంత్రి ఉపన్యాసమో, బుందేల్ ఖండ్‌లో గుండెలుతీసిన బందిపోటు దొంగతనమో లాంటి విషయాలలో మునిగిపోయి ఉంటారు. ఏదైనా ఒకరోజు ఉదయం వార్తాపత్రిక రాకపోతే ఆరోజు అందరికీ ఏమీ తోచనట్టు ఏదో ఇబ్బందిగా ఉంటుంది.

కానీ, మర్నాడు చూస్తే అదే దినపత్రిక నిర్లక్ష్యం చేయబడ్డట్టు విచారంగా మూలపడి ఉంటుంది. ఏ వంటమనిషో బహుశా దానిని అలమార అడుగున పరచడానికో పొట్లాలుకట్టడానికో తీసుకుంటుంది. వార్తాపత్రిక బ్రతికేది ఒక్కరోజే

భారతదేశపు వార్తాపత్రికలు చాలావరకు ఉదయమే వస్తాయి. బొంబాయి, ఢిల్లీ, కలకత్తా వంటి నగరాల్లో కొన్ని సాయంకాలపు పత్రికలు ఇంకా ఉన్నాయిగానీ, మొత్తంమీద మనది ఉదయపత్రికల దేశమే. ఆ పత్రికలు రాత్రిపూట అచ్చయి వస్తూ ఉంటాయి.

మీరు ఉండేది చిన్న పట్టణమైతే స్థానిక దినపత్రిక ఉదయమే వస్తుంది. రోజులో తర్వాత ఎప్పుడో జాతీయ దినపత్రిక తాలూకు డాక్ ఎడిషన్ వస్తుంది. డాక్ ఎడిషన్లో సాధారణంగా ముందురోజు వార్తలే ఉంటాయి. అందుచేత అవి తాజావార్తలు కావు. అయినా సరే, ఎక్కడో ఢిల్లీలోనో, బొంబాయిలోనో, మద్రాసులోనో మరెక్కడో జరిగిన సంఘటనలగురించి విపులంగా తెలుసుకోవాలని ఉంటుంది ప్రజలకి.

అలా రోజూ పొద్దున్నే నీకు వార్తాపత్రిక అందించడానికి కొంతమంది మనుషులు ప్రతిరాత్రీ, వారంలో ప్రతి పగలూ, చివరికి ఆదివారంకూడా ఎంత కష్టపడి పనిచేస్తూ ఉండి ఉంటారో ఎప్పుడైనా ఆలోచించావా? మరి, ఆ పత్రికలే అచ్చువెయ్యకుండా చేతితో వ్రాయాలంటే ఆ పత్రికలవాళ్లు ఇంకా ఎంత ఎక్కువ కష్టపడాలో ఊహించగలవా? నిజానికి వార్తాపత్రికలు అలాగే మొదలయ్యాయి.

ప్రారంభ దశ

ఈనాటి మన వార్తాపత్రికలకి మూలం ఎక్కడో తెలుసుకోవాలంటే, మనం జూలియస్ సీజర్ నాటి రోమన్లవరకూ వెళ్లాలి. అతనే 'ఏక్టా డయర్నా' అనే లిఖిత ప్రకటన పత్రాలు జారీచెయ్యడం ప్రవేశపెట్టాడు. 'ఏక్టా డయర్నా' అంటే 'దైనిక విశేషాలు' అని అర్థం. అలాగే అతనే క్రీ.పూ. 59 లో 'ఏక్టా సెనేటస్' అనబడే సెనేట్‌లో జరిగే చర్చల సంగ్రహపాఠంకూడా వెలవరించడం ప్రారంభించాడు. ఇది ప్రజలంతా చదవడానికి వీలుగా అనువైనచోట్ల, గోడలమీద అంటించేవారు. కానీ త్వరలోనే, ప్రజలకి తమగురించి మరీ ఎక్కువ తెలియడం ప్రభుత్వాధికారులకి నచ్చలేదు. దానితో ఆ న్యూస్ బులెటిన్లు ఆగిపోయాయి. బహుశా ఇది మొట్టమొదటి సెన్సారు నిషేధాల్లో ఒకటి అయి ఉంటుంది.

అచ్చుపనిని చైనీయులు ఏనాడో కనిపెట్టినా, ఐరోపాలోమాత్రం,



అచ్చుయంత్రం పదిహేనో శతాబ్దంలో వాడుకలోనికి వచ్చింది. ఇక భావవ్యాప్తికి అచ్చులో మాట ప్రధాన సాధనమైపోయింది. వార్తాపత్రికలను త్వరితంగానూ, సులభంగానూ తయారుచెయ్య గలిగారు. అక్కడినుంచి మనం చూస్తున్న వార్తాపత్రికలకి ఒకటే చిన్నమెట్టు.

మొట్టమొదటి వార్తాపత్రికలు పదహారో శతాబ్దంలో దర్శనమిచ్చాయి. వాటిలో ప్రధానంగా వాణిజ్యవార్తలే ఉండేవి. ఆ తరువాత రాజకీయ వార్తలుకూడా చేర్చేవారు - ప్రభుత్వ నిర్ణయాలు వర్తక, వాణిజ్యాలమీద ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిస్తాయి కాబట్టి.

1513 లో ఒక 'వార్తా పుస్తకం' లో మొట్టమొదటి 'యుద్ధగాధ' ఒకటి వచ్చింది. దాని శీర్షిక 'ది ట్రూ ఎన్‌కౌంటర్ ఆఫ్‌ది బేటిల్ ఆఫ్ ఫ్లడెన్ ఫీల్డ్'. దీనితో వాణిజ్య, రాజకీయ వార్తలేకాక, వర్తమాన విశేషాలని బీజరూపంలోనైనా అందించే వార్తాపత్రిక సిద్ధమైనట్టే. ఆఖరికి 1609 లో జర్మన్ భాషలో అచ్చయింది. అందరికీ ఆసక్తి కలిగించే వార్తాపత్రిక. దానిపేరు 'అవిసా రిలేషన్ ఓడర్ జీటుంగ్.'

2. భారతీయ వార్తా పత్రికల చరిత్ర

భారతదేశంలో ముద్రణ, ప్రసారాల మూలాలు ఎంతో లోతుగా లేవు. మొహెంజోదారో ముద్రికలమీద, అశోకుడు చెక్కించిన రాతి ఫలకాలలోనూ నాటిమాటకి భిన్నంగా లిఖితరూపంలో భావప్రచారానికి ప్రయత్నాలు జరిగిన మాట వాస్తవమే. అయినా, మనం ఎన్నడూ అచ్చు యంత్రం వంటిదేదీ నిర్మించలేదు. బట్టలమీద అద్దకానికి చాలా చరిత్ర ఉందికానీ, ముద్రణకీ భావ ప్రచారానికీ గల సంబంధాన్ని ఎందుచేతో మనవాళ్లు గ్రహించి వినియోగించుకోలేదు. అత్యవసర వార్తల్ని అంచెటపా పద్ధతిని పంపే వారు. దేశ సంచారంచేసే కవి గాయకులు భావాల్నీ, సిద్ధాంతాల్నీ దేశమంతా ప్రచారం చేసేవాళ్లు. మొగలాయీల కాలంలో వార్తా లేఖరులు చాలా ముఖ్యమైన ఉద్యో గులుగా పరిగణింపబడేవారు. వాళ్లే రాజ్యంలోని దూరప్రాంతాల పరిస్థితుల్ని చక్రవర్తికి తెలియ జేసేవారు.



మొహెంజొదారో ముద్రిక

1550 లో పోర్చుగీసు జెసూయిట్ మత ప్రచారకులు అచ్చుయంత్రాన్ని భారతదేశంలోకి దిగుమతి చేయడంతో ముద్రణాయంత్ర పరిజ్ఞానం మనదేశంలోకి ప్రవేశించింది. అప్పటికి ఐరోపాలో అచ్చుయంత్రాన్ని కనిపెట్టి వంద సంవత్సరాలకి పైగా అయింది. వాళ్లు క్రైస్తవమత ప్రచారానికిగానూ, ధార్మిక గ్రంధాలు, కరపత్రాలు అచ్చువెయ్యడానికి దానిని ఉపయోగించేవారు. తరువాత చాలా కాలానికి, అంటే బ్రిటీషువారు కలకత్తాలోనూ, మద్రాసులోనూ వారి ప్రెసిడెన్సీ పాలనావిభాగాల్ని నెలకొల్పిన తరువాత మొదటి వార్తాపత్రికలు, సుదూరంగా ఉండే ఈ రెండు కార్యాలయాలకీ మనదేశంలో ఉన్న వారిదేశస్థుల గురించి సమాచారాన్ని అందించేందుకుగాను ఈ వార్తాపత్రికలు ఉపయోగపడేవి.

ఈస్టిండియా కంపెనీ పాలనలోని రోజులు మంచి సాహసోపేతమైన రోజులు. ఎందరెందరో తమ అదృష్టాన్ని వెతుక్కుంటూ భారతదేశానికి వచ్చేవారు. వాళ్లలో ఒకడైన జేమ్స్ అగస్టస్ హికీ 1780 లో 'బెంగాల్ గెజెట్' వెలువరించాడు. దానికే 'కలకత్తా జనరల్ అడ్వర్టైజర్' అనికూడా పేరు. ఆ పత్రిక తనని తాను తెలివిగా ఇలా అభివర్ణించుకుంది. "అన్ని పార్టీలకీ అవకాశమిస్తూ, ఏ పార్టీ ప్రభావమూలేని రాజకీయ, వాణిజ్య వారపత్రిక" అని. అయితే, హికీ అన్నిరకాల వ్యాపార ప్రకటనలు, వాణిజ్య వార్తలు, ప్రభుత్వ, రాజకీయ పక్షాల కబుర్లూ కలగలిపి ప్రచురించడం ప్రభుత్వానికి నచ్చలేదు. అందుచేత రెండేళ్లు గడవగానే హికీ జైల్లో పడ్డాడు. ఇంకా కొన్ని వార్తాపత్రికలు పుట్టుకొచ్చాయిగానీ, ప్రభుత్వం వాటిమీద ఓ కన్నువేసి ఉంచుతూ తరుచుగా నిషేధాజ్ఞలు విధిస్తూ ఉండేది. ఇదంతా ఐరోపీయులు ఐరోపీయుల కోసమే వార్తాపత్రికలు నడుపుతున్నప్పటి మాట.

తొలి భారతీయ వార్తాపత్రిక ప్రారంభించిన వ్యక్తి గంగాధర భట్టాచార్జీ. ఆయన 1816 లో 'బెంగాల్ గెజెట్' బెంగాలీ భాషలో ప్రచురించాడు. ఆ

HICKY'S BENGAL GAZETTE; OR, Calcutta General Advertiser.

A Weekly Political and Commercial Paper, Open to all Parties, but influenced by None.

From Saturday July 22d. to Saturday July 29th 1780. [No. XXVI.]

FOREIGN INTELLIGENCE.

News from England by the Duke of Kingston.

THE Lasells Capt. Wakefield, arrived at Madras 30th June left England 14 Feb. with five other Indiamen, under Convoy of 2 74 Gun Ships who saw them clear of the Bay, the Lasells parted with the other Ships in company the 28th of March, in Lat. [illegible] N, and did not afterwards see any Ship or Land until she made Madras. Brings the following News.

[illegible] Gen. Rodney has taken Six Spanish Men of War of the Line, three Frigates, and sixteen Transports, bound from Bilbao to Cadiz. The Spanish Adm. who commanded was blown up.

Sir Peter Parker has taken three French Frigates and Six Transports.

Capt. Johnston has taken a Spanish Register Ship worth 600,000 £. Sterling.

Capt. Luttrell has taken Fort [illegible] in the Bay of Honduras (the Bay of the Gulph of Mexico) with [illegible].

Count De Estaing attacked Georgia, and summoned it to surrender to the French King, but was repulsed.

The Americans are so exasperated at [illegible] to fix on the Place for the [illegible] they will [illegible] with them.

[illegible] Dutch Ships with an Admiral [illegible] with Sheathing Copper [illegible]

[illegible]

Wallace is taken by De Estaing.

Count de Estaing. Will command the French Fleet.

The Clergy in England had offered to government one Million.

The Antigalicans had fitted out a Ships of 50 Guns, 2 Frigates and a Store Ship, which sailed in December; but to where it is not known. 4 Privateers belonging to Liverpool had cut out of St. a Cruize road in the Island of Teneriff 3 Spanish Ships with very valuable Cargoes 1 French Brig bound to Sinegall and 2 Brigs and a Snow belonging to Charles Town in North America; although the Spaniards kept a constant fire from the Castle & Forts and some Guns they had mounted on the Peer head, the expedition was conducted by Capt. Dunlop, in the Mersey as Commodore and are all safe arrived at Liverpool. The [illegible] Fleet is arrived safe in the River.

The Privateers fitted out by the Ladies at Scarborough stiled the Ladies adventure had brought into Plymouth a Spanish Settee valued 300,000 Pounds, and a French Lu. sail privateer of 4 Guns and 20 Swivells she had sail'd 4 Days before from Cherburg.

That Adm. Rodney had destroyed several small vessels and Row Gallies in the Bay of Biglos.

Proposals Submitted to Government by the Directors on a Plan for renewing the Charter for [illegible] Years.

THE Company offer a Loan of 1 Million Ster. without Interest for [illegible] years, to be paid into the Exchequer as in proportion to be settled by the Lords of the Treasury.——On Condition of Government continuing the Company's rights of Exclusive Trade, Revenues, &c. as at present, giving 3 Years notice of future alterations agreeable to the act of Parliament Bill [illegible].

Government to repay back the Loan to the Company on or before the [illegible] of March 1790. The Company's present Right and Possessions [illegible]

[illegible]

Treasury.—This [illegible] of particular Expedition or [illegible] necessity and is neither to [illegible] vidend or any of the following [illegible] fixts.

An annual Account of Profits and Disbursements [illegible] of Trade and Revenue to be delivered to the Lords of the Treasury in every March signed by two or more Directors.

These Profits to be [illegible] 8 per cent to the proprietors, and the overplus to the public, unless the surplus exceeds 20 per Cent which surplus (if still) to be equally divided between the Company and the Public, but the extra overplus is to be credited to pay [illegible] the debt due from Government to the Company. The Dividend to [illegible] 1 per. cent to the proprietors every year. Till it amounts to [illegible] per cent [illegible] the Company's [illegible] of Profits to be equal there[illegible] as 400,000 of the [illegible] due from Government is paid off, then a further Dividend of 1 per Cent. shall be [illegible] to the proprietors ——and when 400,000 [illegible] paid off, the Dividend to be increased [illegible]

[illegible]

[illegible] Government [illegible] the Company to commence in the Month of [illegible] 1780 the Company to [illegible] of the King's Fleet and [illegible] India out of the Territorial Revenues.

The Company shall be under covenant always to reserve a Fund of [illegible] Sterling in [illegible] Treasury of India (for Contingen[illegible]

[illegible]

హిక్కీ బెంగాలు గెజెట్



రామమోహనరాయ్



సురేంద్రనాద్ బెనర్జీ

వెనుకనే వచ్చాడు రాజారామమోహనరాయ్. ఆయన భావాలు భట్టాచార్జీతో సహా అనేకులని ప్రభావితం చేశాయి. రామమోహనరాయ్ తన పార్కీ, ఆంగ్ల ప్రచురణలని సంఘ సంస్కరణోద్దేశ్యాలు వ్యాప్తిచెయ్యడానికి, సతీసహగమనం వంటి దురాచారాలకి వ్యతిరేకంగా ప్రచారం చేయడానికి, ప్రభుత్వాన్ని విమర్శించడానికి, ఇంకా పాశ్చాత్య దేశాల సాంస్కృతిక రాజకీయ భావాలని బెంగాల్ ప్రజలకి దగ్గరగా తీసుకురావడానికీ వినియోగించాడు. ఆధునిక భారతీయ పత్రికారచన పక్వస్థితికొచ్చింది. 1857 నాటి సిపాయిల తిరుగుబాటు దానికి తాత్కాలికంగా అవరోధం కలిగించినా, పథ నిర్దేశం మాత్రం జరిగింది.

తిరుగుబాటు ఫలితంగా ప్రభుత్వం పత్రికారంగంలో కఠినమైన శాసనాల్ని చేసింది. వాటిని ఎంతోమంది ఆంగ్లేయులే విమర్శించారు. స్వేచ్ఛాయుతమైన పత్రికలైతేనే సేఫ్టీ వాల్వుగానూ పనిచేస్తాయి, ప్రభుత్వానికి వార్తలందించడానికీ పనికొస్తాయని వాళ్లు అభిప్రాయపడ్డారు.

Subscription yearly Rs. 6.
„ Half yearly Rs. 3.

THE SIMLA VISIT

YOUNG INDIA

Published Every Wednesday. **Edited by M. K. Gandhi.**

New Series
Vol. III. No. 21

AHMEDABAD, WEDNESDAY, MAY [illegible], 1921

Price Two Annas
Per Copy.

Notes.

Maulana Mahomed Ali—I observe that the *Indian Social Reformer* rates me for not having said anything about Moulana Mahomed Ali's speech at Madras, and not having criticised Lala Lajpatrai's at Bombay. I must not answer the inferences and the innuendoes contained in the paragraph. Critics do not know under what difficulties I edit *Young India*. I rarely read newspapers. I cannot even get them during my incessant travelling. But having read the criticism, I purposely procured at Simla a copy of the Moulana's speech. I have only just read it. I have twice read the paragraph criticised, and I am of opinion that it contains nothing in it that is objectionable. The speech is certainly not inconsistent with his interview at Allahabad. In the Madras speech, he simply states the Muslim position. In the Allahabad interview, he has accepted my application and restriction of the ideal Muslim conduct. There is no doubt that if the Mussalmans could take up arms, they would [illegible] in defence of Islam. The difficulty arises because of [illegible] belief in the impossibility of the Afghans invading to defeat the British without wishing at the same time to occupy India. That may be or will be a good reason for Mussalmans, if they are true to India, not joining the Afghans even if they were able. But we may not dispute the theoretical religious right of Mussalmans to state their correct position. We can only honour them for it. The two great qualities of the brothers are their bravery and sincerity. And I can read nothing but these two qualities in the Madras speech.

Lala Lajpat Rai—Let me take the *Indian Social Reformer* into the secret of my methods. My assistant drew my attention to the hostile criticism of Lalaji's speech and asked me whether I wished to say anything upon it. I had not the text of his speech before me, nor had seen any criticism. I therefore wrote to Lalaji, asking him to enlighten me on the matter, and suggesting that he should apologise, if a single hasty word was uttered. It has been my privilege on close acquaintance to find him generous, forgiving and frank. He said in his letter that his Bombay speech was a specially considered utterance, and that he had not attacked any person in it. He had only dealt with the action of the Moderates as a party. He sent me the cutting for my opinion. This was whilst I was in Sindh. I was unable to read it and had forgotten all about it, till the *Reformer's* rebuke reminded me of it. I have now read Lalaji's speech and have much pleasure in stating that I find nothing offensive or discourteous in it. It is undoubtedly in Lalaji's fighting style. It is a party speech. He has adopted, by long residence in the west, the western form of criticism. But it is best western form. There is nothing vulgar in it. His charges are not unjustified by the conduct of the Moderate ministers. His worst charge is that they have merged themselves in the bureaucracy. It is a serious charge to make, but the instances adduced by him surely prove it. The Moderates may retort, if they choose, that outsiders cannot appreciate the difficulties of the ministers. But that is just what proves the error of the great leaders who find themselves allied with the Government. They should have known that such would be their lot, or they should now know by experience, that it is no use being ministers, until they have an effective control over the Government policy. All the repression that is now going on, is almost as bad as before. It makes little difference that now there is the farce of a trial. The fact is, that most of the political sections of the Penal Code are such as to bring almost every non-co-operation speech under them. I believe that if I was charged, I should have to plead guilty to the charge of sedition. It is the duty of a non-co-operator to preach disaffection towards the existing order of things. Non-co-operators are but giving disciplined expression to a nation's outraged feelings. I should like to see a considered reply to Lala Lajpat Rai's strong indictment. In my humble opinion, the speech of Lala Lajpat Rai does not betray any loss of temper, and is quite in keeping with the advice he tendered the youth of the country in his concluding paragraphs.

'A Messenger of God'—I have received a cutting, in which I am reported to be credited with being a messenger of God, and I am asked whether I claim to have any special revelation from God. I have already dealt with the miracles attributed to me. As to this the latest charge, I must disown it. I pray like every good Hindu. I believe that we can all become messengers of God, if we cease to fear man and seek only God's Truth. I do believe I am seeking only God's Truth and have lost all fear of man. I therefore do *feel* that

'యంగ్ ఇండియా' మొదటి పుట


केसरी.

वर्ष १. पुणें:—मंगळवार तारीख २५ जानेवारी १८८१ अंक ४.

नवनीताची नवीन आवृत्ति.

REGISTER NO. 000.

ANNUAL SUBSCRIPTION RUPEES 6.



SINGLE COPY ANNAS 2.

A WEEKLY REVIEW

OF

National Religion, Literature, Science, Philosophy, &c.,

Vol. 1. | SATURDAY, 3rd JULY 1909. | No 3.

CONTENTS.

OFFICE—14 SHAM BAZAR STREET, CALCUTTA.

'కేసరి' మొదటి పుట

'కర్మ యోగిన్' వార పత్రిక మొదటి పుట

సెన్సారు నిబంధనలు ఎంత తీవ్రంగా ఉన్నప్పటికీ, దాదాభాయ్ నౌరాజీ నడిపిన రాస్త్ గోఫ్తార్, సురేంద్రనాథ్ బెనర్జీ నేతృత్వంలోని బెంగాలీ వంటి పత్రికలు సాంఘిక దురవస్థల పట్ల తమ అభిప్రాయాల్ని ప్రకటిస్తూనే వచ్చాయి. వీటిలో 1919 లో ప్రారంభించబడిన యంగ్ ఇండియా అనే ఒక వారపత్రికకూడా ఉంది. దాని సంపాదకుడు మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ. మహాత్ముడు కేవలం న్యాయవాదిగా ఉండడంతో సంతృప్తిచెందలేదు. సమాజ సేవకుడిగా, రాజకీయ కార్యవేత్తగా ఆయన పత్రికారంగం ఎంత శక్తివంతమైనదో బాగా అర్థంచేసుకొని, 1922 లో చెరసాలకి వెళ్లేదాకా వందలకొద్దీ వ్యాసాలు వ్రాసి తన భావాలు వ్యాప్తిచేశాడు. ప్రెస్సులు మూతపడినా నిరుత్సాహపడవద్దని,

రచనలన్నిటినీ చేత్తో కాపీచేయమనీ ఆయన పత్రికా కార్మికులకి చెప్పేవాడు. ఏవిధంగానైనా పాఠకులు, జరుగుతున్న అన్యాయాల గురించీ, స్వపరిపాలన ఆవశ్యకత గురించీ ప్రజలకి తెలియజేస్తూ ఉండాలి. వార్తాపత్రికల్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక ఆయుధంగా ఉపయోగించిన మరొకవ్యక్తి బాలగంగాధర తిలక్. ఆయన తన కేసరి, మహ్రాటా పత్రికల్ని మరాఠీలో ప్రచురించేవాడు. 1881 లో మొదలైన కేసరి ప్రత్యేకంగా సామాన్య ప్రజలకోసం నిర్దేశింపబడింది. తిలక్, శిశిరకుమార ఘోష్‌ను తన గురువుగా అంగీకరించి, ఆయన పోరాటశైలిని తన రచనల్లో అనుసరించాడు.

జాతీయ ప్రయోజనాల కోసం, జాతీయ దృక్పథంతో నడిచిన అటువంటి పత్రికలే కాక, ఇతరమైనవికూడా పందొమ్మిదో శతాబ్దపు నడిమి చివరి సంవత్సరాల్లో స్థిరంగా నెలకొన్నాయి. వీటిలో కొన్ని నిలదొక్కుకొని, ఇంకా బలంగా పెద్దవిగా పెరిగి, నేటి ప్రముఖమైన పత్రికా సంస్థలుగా రూపొందాయి. మీరు వాటిపేరు బాగా ఎరుగుదురు. కానీ, వాటి ఆసక్తికరమైన పుట్టుకలని గురించి బహుశా ఎరగరు. వాటిలో ఒకటైన ది హిందూ శతాధిక సంవత్సరాలకి పూర్వం, అంటే 1878 లో మద్రాసులో స్థాపించబడింది. ఆ పత్రికల్ని ప్రచురించి సంపాదకత్వం నెరపిన వ్యక్తులు ఆలోచనాపరులే కాదు, మహా సాహసవంతులుకూడా. వాళ్లల్లో కొందరు ఆంగ్లేయులు. వాళ్లుకూడా పత్రికా స్వాతంత్ర్యం కోసరం, దేశ స్వాతంత్ర్యం కోసరం వాళ్ల పత్రికల్ని ఉపయోగించారు.

బాగా చెప్పుకోదగ్గ కథల్లో అమృత బజార్ పత్రిక ఉదంతం ఒకటి. 1868 లో శిశిరకుమార్ ఘోష్, అతని ఎనిమిదిమంది అన్నదమ్ములూ కలిసి రూ. 32 లకి ఒక సెకెండ్ హాండ్ అచ్చుయంత్రాన్ని కొని, జెస్సూర్ జిల్లాలోని వాళ్ల స్వగ్రామం అమృత బజార్‌లో (ఇప్పుడు బాంగ్లాదేశ్‌లో ఉంది) నెలకొల్పారు.


భారతదేశ ప్రజలకి జరుగుతున్న అన్యాయాలగురించి వ్రాసేటప్పుడు వారిపత్రిక మర్యాదకరమైన భాష ఉపయోగించలేదు. త్వరలోనే వాళ్లు కష్టాల్లో పడ్డారు. అప్పుడప్పుడు ప్రెస్ మూసెయ్యాల్సి వచ్చేది. 1869 లో కొన్ని శీర్షికలు ఇంగ్లీషులో ప్రచురించడం ప్రారంభించి, భాషా పత్రికలకి వ్యతిరేకంగా 'ఆంగ్లో - వెర్నాక్యులర్ ప్రెస్ లాస్' జారీ అయేసమయానికి రాత్రికి రాత్రే పత్రికని పూర్తిగా ఇంగ్లీషులో ప్రచురించి, ఆవిధంగా నిషేధచట్టాన్ని తప్పించుకున్నారు !

'ది బాంబే టైమ్స్' అనే పత్రిక రాబర్ట్ నైట్ సంపాదకత్వంలో ఉండేది. అదే తరువాత ది టైమ్స్ ఆఫ్ ఇండియా గా రూపొందిన నాలుగు పత్రికలలో ఒకటిగా మారింది. 'ది టైమ్స్ ఆఫ్ ఇండియా' 1861 లో పుట్టి, థామస్ బెన్నెట్ ఆధ్వర్యంలో, రాబర్ట్ నైట్ సంప్రదాయాన్ని కొనసాగించింది. త్వరలోనే స్వేచ్ఛాప్రియ మనస్కులైన సంపాదకులతో సుస్థిరంగా వేళ్లు పాతుకుంది. ఆ పత్రికకి ప్రారంభదినాల్లోనే భిన్న దృక్పథాలు ప్రతిఫలించే సమగ్రమైన వార్తావ్యవస్థ ఉండేది. బాంబే క్రానికల్ ప్రసిద్ధ సంపాదకుడు బెంజిమన్ గై హార్నిమన్, టైమ్స్ ఆఫ్ ఇండియా ను "బోరి బందర్ వృద్ధ వనిత" అని అభివర్ణించినా, ఆ పత్రికతో పోటీపడలేక పోయాడు. వీటంత పాతది కాకపోయినా, కొంత చారిత్రక ప్రాధాన్యత గల పత్రిక, 1938 లో జవహర్‌లాల్ నెహ్రూ సంచాలక సమాఖ్య అధ్యక్షుడుగా ప్రారంభమైన నేషనల్ హెరాల్డ్. చాలాకాలం నిలబడ్డ కొద్దిపాటి రాజకీయ పక్షపత్రికల్లో ఇది ఒకటి.

ఆరోజుల్లో ఎంతోమంది సాహసవంతులూ, ప్రతిభావంతులూ పత్రికారచన వైపు ఆకర్షితులయ్యారు. బెంజిమన్ గై హార్నిమన్ ఎప్పుడూ భారతీయుల పక్షమే. 1905 లో బెంగాల్ విభజనకి వ్యతిరేకంగా జరిపిన ప్రదర్శనలో అతను ధోవతి ధరించి కాళ్లకి చెప్పులులేకుండా నడిచాడు. విల్లింగ్‌డన్‌కు స్మారక చిహ్నాన్ని నెలకొల్పడాన్ని నిరసిస్తూ ఉద్యమాన్ని నడిపాడు. 1918 లో



బెంజమిన్ గై హార్నిమన్



NAL HERALD

THIS MADNESS AND DEATH

'నేషనల్ హెరాల్డ్'లో నెహ్రూ వ్రాసిన ఒక వ్యాసం

భయంకరమైన ఫ్లూ వ్యాధి ప్రబలినప్పుడు ఇంటింటికీ వెళ్లి ప్రజలకి సహాయాన్నందించాడు. రౌలట్ చట్టాలకి వ్యతిరేకంగా సత్యాగ్రహాలు చేశాడు. అమృతసర్ మారణకాండ గురించి అతను పత్రికల్లో వ్రాసినప్పుడు అస్వస్థుడుగా ఉన్నా మంచంమీదనుంచి ఈడ్చి 1919 లో స్వదేశానికి పంపించివేశారు. కానీ 1921లో మళ్లీ అనుమతిలేకుండానే తిరిగి వచ్చేశాడు.

అలాగే రడ్యార్డ్ కిప్లింగ్ ఉండేవాడు. (కిమ్, జంగిల్ బుక్, బేరక్ రూమ్ బేలడ్స్ గ్రంథాల రచయిత). అతనుకూడా లాహోర్‌లో సివిల్ అండ్ మిలిటరీ గెజెట్ సంపాదకవర్గంలో ఉంటూ, తన సమయాన్నంతా పేలవమైన ప్రభుత్వ రిపోర్టుల ప్రూ ఫులు దిద్దుతూ గడిపేవాడు. సహజంగానే ప్రభుత్వాన్ని విమర్శించడం మొదలుపెట్టాడు. "డిపార్ట్‌మెంటల్ డిట్టీస్" అనేపేర తర్వాత అచ్చయిన అతనిపద్యాలు మొదట సివిల్ అండ్ మిలిటరీ గెజెట్‌లోనేవచ్చాయి. అతని వ్యంగ్య రచనలు పైఅధికారులని బాగా చికాకుపరచడంతో అతనిని అలహాబాద్‌లోని ది పయొనీర్ పత్రికకు బదిలీచేశారు. అయితే అక్కడకూడా

॥भारतजीवन॥

अयं निजः परो वेति गणना लघुचेतसाम् ।
उदारचरितानान्तु वसुधैव कुटुम्बकम् ॥१॥

१ भाग	बनारस सम्वत् १९४० मि० फाल्गुन शुक्ल १४ चन्द्रवार १० मार्च सन् १८८४ ई०	अंक २

☞ भारतजीवन का दाम अग्रिमवार्षिक डाक महसूल सहित १॥)

BHARATJIWAN.
PUBLISHED EVERY MONDAY.

BENARES,
10th MARCH 1884.

श्री

मङ्गला चरणम् ।

जय जय जय जग जननि देवि जग ज-न्म मुक्ति मिति । जय जय जय गुण कर्म निवेदन बहु रूप सुन मिति । जय जय ज-म्बु द्वीप भवन भूमि धर भूपति नन्दिनि । जय जय जय सुर असुर नाग मुनि मानव वन्दिनि । जय जय जय अपरम परम च-रण कमल रत भय हरनि । जय जय जय भारत भरनि "भारत जीवन" जीवन करनि ॥२॥

यह क्या अत्याचार नहीं है ।

जब से यह इलबर्ट बिल का झगड़ा उठा तब से हिन्दुस्तानियों पर कुछ गौराङ्ग प्रभुओं का ऐसा कोप हो रहा है कि कुछ वर्णन हो नहीं हो सकता, जहां देखो तहांही बिचारे देशियों के सिर पर आ-पत्ति दिखलाई पड़ती है जहां देखो तहां ही खिचड़ी पकी जाती है- न जाने कैसी साअत से इस इलबर्ट बिल की प्रस्तावना की नींव डाली गई कि तब से एकठेर एकड़ा और झगड़े पर झगड़ा चला आता है । हम देखते हैं कि जब इन गौराङ्ग महा-शयों का वश भी मान काउंसिल से नहीं चलता तो अपना क्रोध हम हिन्दु-स्तानियोंही के सिर उतारते हैं मसल है कि "गदहे पछाड़ से भार लोहे बर की सिर"—पाठक हम आप लोगों को थो-ड़ा सा हत्तान्त मानिकपुर के मुकदमें का सुनाते हैं जिस्से आप लोगों को ज्ञात प-ड़ेगा कि हमारा कहना कैसा है—

ओरडाम बार्ट इलकामरटरी के अप-टेनेंट वेल्स साहब एक दिन मानिकपुर के इष्टेशन पर रेल गाड़ी से उतरे, इष्टेशन मास्टर को मालुम हुआ कि वे दूसरे क्लास का टिकट लेकर पहिले क्लास की गाड़ी में आये थे इस कारण उन्हों ने उनसे टिकट मांगा—वेल्स साहब ने कहा कि यदि ऐसा सन्देह हम पर करोगे तो हम तुम्हें खूब पीटेंगे, इतना कह कर चलते हुए और उसी काल में कहीं तीन दिन तक शिकार खेलते रहे । इसके उ-परान्त उन्होंने अपना माल असबाब एक ऊंट पर लादके उसी इष्टेशन पर भेज दि-या और पीछे से आप भी ११ बजे रात को आये, इष्टेशन पर पहुंच कर इष्टेशन मास्टर के कमरे के पास गये और पूछा कि ह-मारा माल कहां है । उस बिचारे को क्या मालुम था और वह अपने काम में ध्यान पूर्वक लगा था इस कारण उसने कुछ उत्तर न दिया । तब साहब ने पुनः वही बात पूछी और कमरे के भीतर घुस गये । इष्टेशन मास्टर ने साहब से पूछा कि आप का क्या नाम है, परन्तु वह अपने ही गठरी की धुन गाये जाते थे—बाबू ने कहा कि हम आप के माल का हाल कुछ नहीं जानते । इतने में एक रेल के सिपाही ने आकर साहब का माल दि-खला दिया, वेल्स साहब तब कमरे के बाहर चले गये परन्तु जाते समय धमका गये कि यदि फिर हमारे साथ ऐसी बातें करोगे तो हम तुम्हें जुतियों मारेंगे, थोड़ी देर के उपरान्त साहब फिर इष्टेशन मास्टर के पास आये और कहा कि हमारे वेटिङ्ग रूम (Waiting room) में न तो चारपाई

'భారత్ జీవన్' వారపత్రిక

മാതൃ...

ഡിസംബർ രണ്ടു മുതൽ അരിറേഷൻ ആറൗൺസ്

കുട്ടനാട്ടിൽ വെള്ളപ്പൊക്കം, കീടബാധ...

കോത്താരി സാരികൾ


మలయాళం దినపత్రిక 'మాతృభూమి'

ഭൂമി



சுதேசமித்திரன்


THE SWADESAMITRAN



"இந்தியாவிலுள்ள தமிழ்நாடு தமிழருக்கே"

கோஷத்தை கருணாநிதி மாற்றிக்கொள்கிறார்

டில்லி விருவுக்கு இதுவே விடையாம்



ஜனாதிபதிக்கு 79 வயது


இந்த ஆண்டு அரசு செலவு ரூ. 400 கோடி குறைகிறது



கருணாநிதியிடம் திமுக. எம்.எல்.ஏ. ராஜினாமா கடிதம்

'மித்திரனில்' எழுப்பப்பட்ட பிரச்னை

திருத்தணி அறங்காவலர் மீது நடவடிக்கை: முதல்வர் உறுதி



శతాధిక సంవత్సరాల క్రితం స్థాపించిన తమిళ దినపత్రిక 'స్వదేశ మిత్రన్'

అతను తన హాస్యకవితలు, వ్యంగ్య రచనలు కొనసాగించాడు. కానీ వార్తాపత్రికలు సాధారణంగా గంభీర విషయాలపైనే మొగ్గుచూపుతూ ఉండడంవల్ల కిప్లింగ్ పెద్దగా ప్రశంసలని పొందలేదు. తరువాత ది పయొనీర్ పత్రిక తాలూకు ఆ సంచికలు అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో ఎన్నో వందలడాలర్లకు అమ్ముడుపోయాయి. ఇప్పటికీ సివిల్ అండ్ మిలిటరీ గెజెట్ అతన్ని జ్ఞాపకాల్లో జీవిస్తూనే ఉందంటారు.

ఆవిధంగా మనం గమనించవలసిన దేమిటంటే భారతీయ వార్తాపత్రికలు, వాటి సంపాదకత్వమూ ప్రచురణా భారతీయులు చేసినా, బ్రిటీషువారు చేసినా, భారతదేశపు స్వాతంత్ర్య సంగ్రామ గాథతో బాగా ముడిపడి ఉండేవి. ఈ పత్రికల ఆకర్షణీయమైన పేర్లలో కొన్ని మీరు తెలుసుకోవాలి. కేసరి, మహారాటా, ఇండియన్ రివ్యూ, బాంబే క్రానికల్, లిబర్టీ, పార్వర్డ్, ఎడ్వాన్స్, సర్వెంట్ ఆఫ్ ఇండియా, జస్టిస్, బెంగాలీ, వందేమాతరం, అల్ హిలాల్, స్వరాజ్య, హితవాద. వాటిలో కొన్ని ఇంకా నడుస్తున్నాయి. కానీ చాలామటుకు చరిత్రలో కలిసిపోయాయి.

ఎంత నిరంకుశ ప్రభుత్వమైనా ప్రజల వాక్‌స్వాతంత్ర్య కాంక్షని అణచి ఉంచలేదనే నిజాన్ని దేశదేశాల్లో, వివిధ శతాబ్దాల్లో నడిచిన వార్తాపత్రికల చరిత్ర తెలియజేస్తుంది. భావాల్ని ప్రజ్వరిల్లపజేయడానికి, ప్రజలు వాటిని తెలుసుకునే హక్కుని పరిరక్షించడానికీ పత్రికలు అద్భుత సాధనం. ఇవాళ ఎన్నెన్ని పత్రికలు పుడుతున్నాయో, అన్ని సమసిపోతున్నాయి. భారతదేశానికి లెక్కలేనన్ని వార్తాపత్రికలు, ఇతర పత్రికలు ఉన్నాయి.

3. వార్తలగది, సంపాదకుడు

వార్తాపత్రికకి వార్తలగది (న్యూస్ రూమ్) గుండెకాయ. నగర వార్తలు, దేశ వార్తలు, ప్రపంచ వార్తలూ సేకరించబడేది ఇక్కడే. ఇక్కడినుంచి విలేఖరులు వారి కథలకి వివరాలు సేకరించడానికి బయటికివెళ్ళి, సమాచారాన్ని ఇక్కడికే తీసుకురావడమో, టెలీఫోను చెయ్యడమో చేస్తారు. ఇక్కడే టెలీప్రింటర్ యంత్రాలు కూడా దేశంలోని పెద్దనగరాలనుంచి, బయట ప్రపంచంనుంచీ సంగ్రహించిన వార్తలతో రేయింబవళ్లు టకటకలాడుతూ ఉంటాయి. టెలీప్రింటర్ సంబంధ సౌకర్యాలు ఉన్నజిల్లాలు అక్కడికి వార్తల్ని పంపిస్తాయి. టెలీప్రింటర్ యంత్రం అంటే విద్యుత్ తీగలతోనో, రేడియో తరంగాలతోనో కలపబడ్డ టైపురైటర్లలా ఉంటుంది. ఏ ఢిల్లీనుంచో ఒక ఆపరేటరు ఒక ఆఫీసునుంచి ఒక సందేశం టైపుచేసి పంపితే, అది దేశవిదేశాల్లోని సంబంధిత పత్రికా కార్యాలయాలన్నిటికీ అదే క్షణాన అందుతుంది.

పత్రికా ప్రకటన కర్తలనుంచి కూడా వార్తలు అందుతుంటాయి. అంటే ప్రభుత్వం, పరిశ్రమలు, వాణిజ్యవేత్తలు జారీచేసే ప్రకటనలు అన్నమాట. వార్తలకి మరో ఆధారం ఏమిటంటే వార్తా సంస్థలు (న్యూస్ ఏజన్సీస్). ఈ సంస్థలు విలేఖరులనీ ప్రతినిధులనీ నియమిస్తే వారుకేంద్ర కార్యాలయానికి వార్తలు సేకరించి పంపుతారు. భారతీయ వార్తా సంస్థల్లో యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా, ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాలు ఇంగ్లీషులో వార్తలని అందిస్తే,

సమాచార భారతి, హిందుస్థాన్ సమాచార్‌లు హిందీలో వార్తలనందిస్తాయి.

సముద్రంలాంటి అపారమైన ఈ పదసముదాయాన్ని విభజించి, ఎంపికచేసి, ఎంపికయిన అంశాల్ని అవసరమైన సైజుకి తగ్గించి, దానిని పాఠకులకి ఆకర్షణీయంగా తయారుచేసి సరఫరాచేయడం ఎంతో నేర్పుతో కూడుకున్న పని. ఎంతపెద్ద వార్తాపత్రికయినా ఎంపిక తప్పదు. ఎందుకంటే, సంపాదించిన వార్తలు, ప్రచురించడానికి ఎంత అవకాశం ఉందో అంతకు రెట్టింపుకిపైగా ఉంటాయి ఎప్పుడూ. అక్కడే నిర్దేశకత్వమూ, సంపాదకత్వ నాయకత్వమూ అవసరం.

వార్తాపత్రిక అనేది 'వేడి వేడి' వార్తలు, కథాంశాలు, అభిప్రాయాలు, సంపాదకీయాలు, క్రీడావార్తలు, వాణిజ్యవార్తలు, ఛాయాచిత్రాలు, వ్యాపారప్రకటనలు ఇన్ని అంశాల మిశ్రమం కాబట్టి, మర్నాటి పత్రికలో విషయాలని స్థూలంగా నిర్ణయించడానికి ఒకపద్ధతి ఉండాలి. ఇది సాధారణంగా వరుసగా కొన్ని సమావేశాలలో జరుగుతుంది. సంపాదకుడు వివిధ వర్గాలవారితో సంప్రదింపులు జరుపుతాడు. ఉదాహరణకి, వార్తా సంపాదకుడు, ముఖ్య ఉపసంపాదకులు, ప్రధాన విలేకరులు కలిసి ఏయే వార్తలు రావడానికి అవకాశం ఉందో, ఏఏ తాజావిశేషాలకి అవకాశం యివ్వాలో, పత్రిక ఏ కథల్ని తవ్వితీసి పరిశోధించాలో చర్చించుకుని, ఎవరు దేనిని కవర్ చెయ్యాలో స్థూలంగా నిర్ణయిస్తారు.

సంపాదకుడు సంపాదకీయాలు వ్రాస్తే తన సహోద్యోగుల్ని కూడా కలిసి మర్నాటికి సిద్ధం చేయవలసిన అంశాలను గురించి నిశ్చయిస్తాడు. ఇవి వర్తమాన విషయాలగురించి వ్యాఖ్యల్ని చేస్తాయి. తర్వాత అతను సిబ్బందిలోని నిపుణులతో పత్రికలో చేర్చవలసిన ఇతర విషయాలనుగురించి చర్చిస్తాడు. వీరు సామాన్యంగా కళాసంపాదకుడు, క్రీడా సంపాదకుడు, ప్రకటనల నిర్వహణాధి

আনন্দবাজার পত্রিকা

পেট্রোলের এই দর বৃদ্ধি

কলকাতার কড়চা

ভাসানির চরের বার আনাই এখন ব্রহ্মপুত্রের গর্ভে

তিস্তার জল বণ্টনকে কেন্দ্র করে নতুন আন্দোলন

দেশ



'ఆనందబజార్' పత్రిక సంపాదకీయ పుట

కారి ఇలా ఉంటారు. కళా సంపాదకుడు ఛాయాచిత్రాలు, రేఖాచిత్రాల్ని నిర్ణయిస్తే, ప్రకటనల మేనేజరు అడ్వర్‌టైజుమెంట్లను పరిశీలించి మొత్తం ఎంత బాగా అమ్మకం అయిందో సంపాదకుడికి తెలియజేస్తాడు. ఈ సరికి మరునాటి వార్తాపత్రిక ఎలా ఉంటుందో ఒక అవగాహన ఏర్పడిపోతుంది.

వార్తల గది

వార్తాపత్రికలో పనిచేసే సంపాదకవర్గం గురించి తెలుసుకోవాలనుకుంటే వాళ్లందరినీ ఒక పెద్దగదిలో ఊహిద్దాం. నిజానికి ఆధునిక వార్తాపత్రికలు తమసిబ్బందిని అలాగే నియమించి ఉంచుతాయి; ప్రశాంతంగా ఉండే పెద్ద హాలులో ఏ ఆటంకములేకుండా. కానీ వాళ్ళుకూడా అద్దాల గదుల్లో ఉండడం వల్ల అందరి దృష్టికీ కనబడుతూనే ఉంటారు. ఆధునిక ఎలక్ట్రానిక్ ముద్రణా యంత్రాలన్నీ నిశ్శబ్దంగా ఉంటాయి కనుక, ఆ గదీ నిశ్శబ్దంగానే ఉంటుంది.

ఆ గది రెండు భాగాలుగా విభజింపబడి ఉంటుంది. ఒకవైపు తరచిచూడవలసిన వార్తలు, నివేదించవలసిన వార్తలపనీ చూస్తే, మరొకవైపు ఎడిట్ చెయ్యాల్సిన వార్తలపని చూస్తారు. విలేఖరులు బయటకువెళ్లి రోజువారీ విశేషాల్ని సంపాదించుకుని వస్తారు. ఇవి ముందే ప్రకటించబడి, పత్రిక రోజువారీ శీర్షికల్లో ప్రచురించవలసిన సభలు, సమావేశాల వంటి వార్తలు, పత్రిక ఆదేశించిన ఫీచర్ (కథా రూపంలో సంఘటనల నివేదికలు) తయారుచేసుకురావడం, జరిగిపోయిన సంఘటనల దర్యాప్తుకూడా చేస్తూ ఉంటారు. వాటిలో కొన్ని పరిశోధిత గాధలు ఉంటాయి. విలేఖరులు నేరాలను తవ్వితీసి బయటపెడుతూ ఉండడం, ప్రజలనుంచి ప్రశంస, మెప్పు పొందడమూ జరుగుతూ ఉంటాయి. సాధారణ విలేఖరులు నేరాలు, కోర్టులు, మునిసిపాలిటీల వంటి సామాన్య విషయాలతో ప్రారంభిస్తారు. మునపటిలాకాక, ఇప్పుడు అనేకమంది స్త్రీ విలేఖరులూ ఉన్నారు. వాళ్లు అప్పుడప్పుడు శక్తికిమించిన కార్యాలు కూడా సాధించుకురాగలరనినిరూపించుకున్నారు.

ఇలా రోజువారీ, సామాన్య విశేషాలతో మొదలుపెట్టిన విలేఖరి క్రమంగా ప్రత్యేక పనులు నేర్చుకుంటాడు. క్రీడా విలేఖరి క్రీడలు మాత్రమే కవర్ చేస్తాడు. నేర గాథల విలేకరి నేరాలు చూస్తాడు. త్వరలోనే అందుకు పనికివచ్చే పోలీసుశాఖ వారితోనూ, ఎందరో నేరస్థులతోనూ కూడా పరిచయాలు పెంచుకుంటాడు.

పూర్వం ఒకప్పుడు విలేఖరికి కావలసిన సామగ్రి అంతా పెన్సిలూ, నోట్ బుక్ మాత్రమే అనుకునేవారు. వెళ్లిన పని చేసుకొచ్చాక విలేఖరి ఆ కథని టైపుచేసేవాడు. విలేఖరులకి షార్ట్‌హేండ్‌లో ప్రావీణ్యం విధిగా అవసరమయ్యేది. కానీ ఈనాడు వాళ్లు టేపురికార్డర్లను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఇంటర్వ్యూలలో అయితే మరీను. దేశీయ భాషలలో విలేఖరులైతే తమ కథనాన్ని ఇంకా చేతితోనే వ్రాసుకుంటున్నారు.

ఇంకో రకమైన విలేఖరులు ఉన్నారు. నిజానికి వీరు విలేఖరులేగానీ, వారికి విశేషమైన పేరు ఒకటుంది - ముఖ్యంగా ఢిల్లీలో - ప్రత్యేక ప్రతినిధి అనో, స్పెషల్ కరస్పాండెంటు అనో. వారు భారతదేశపు పార్లమెంటు వ్యవహారాలు, ఇతర మంత్రిత్వశాఖల కార్యకలాపాలనీ గురించి వివరిస్తారు. సామాన్యంగా వీరు నీరసమైన ఉపన్యాసాలు, నిరర్థకమైన వాగ్వాదాలూ వింటూ కూర్చోవలసి వస్తుందిగాని, అప్రమత్తతతో ఉంటే ఒక్కొక్కప్పుడు ఉత్తేజకరమైన సంఘటన ఏదైనా జరిగితే దానివలన ప్రయోజనం పొందవచ్చు. కొంతమంది తమనితాము రాజకీయ ప్రతినిధి అని, పారిశ్రామిక ప్రతినిధి అని, సైన్సు కరస్పాండెంటు అని, ఇటీవల ఒక పత్రికలో అయితే స్త్రీల వ్యవహారాల ప్రత్యేక కరస్పాండెంటు అనీ ఇలాపిలుచుకుంటున్నారు.

టికర్ (టెలిప్రింటర్‌గాని, టెలెక్స్‌గాని) ద్వారానూ, పోస్టులోను పత్రిక ఆఫీసుకి వచ్చే వార్తలని, విలేఖరులు స్వయంగా తీసుకువచ్చే వార్తలని, ఫీచర్లనీ ఎడిట్ చేసి తిరగరాస్తాడు ఉపసంపాదకుడు (సబ్ ఎడిటర్). వచ్చిన సమాచారం

ગુજરાત સમાચાર

રવિવારની સાપ્તાહિક પૂર્તિ

પ્રવાસી પતંગિયાં


કાશ્મીરના જી. એમ. શાહ પ્ર. ફારૂકની આડ!

નરનું સૌન્દર્ય અને માદાની શક્તિ

"પાકિસ્તાન: ઘેરાતાં વાદળો" ઝિયા સામે કે વિકાસ સામે ?

ક્રિકેટથી થાકેલો લોઈડ વિશ્વકપની હારનો બદલો લેવા માંગે છે?





નવરાતરમાં નવરા પેથાંભાઈના તરંગ-તુક્કા

ભારતીય સંસ્કૃતિના અમૂલ્ય વારસા સમા બે અમૂલ્ય ગ્રંથો







મોહસીન ખાને આવું નાટક કેમ કર્યું?



గుజరాతీ దినపత్రిక 'గుజరాతీ సమాచార్' ఆదివారం అనుబంధం



వ్యంగ్య చిత్రకారుడు అబు

అంతటినీ ఏరి వేరుచెయ్యడం, పెద్దపెద్ద రచనలని అవసరమైన పొడుక్కి కుదించి మళ్లీ వ్రాయడం, చక్కటి శీర్షికలు ఉంచడం - ఇదంతా ఎంతో నేర్పుతో చెయ్యాల్సిన పని. కానీ ఒక్కొక్కప్పుడు ఉధృతంగా వచ్చిపడే రిపోర్టులయితే మరీ కుర్చీకి అతుక్కుపోయి కూర్చుని చెయ్యాల్సివస్తుంది. అయితే అది ప్రవృత్తికి సంబంధించిన విషయం. నిజానికి ఏ విలేఖరీ 'సబ్'గా తనవంతు పనిని బాగాచెయ్యకపోతే మంచి పనిమంతుడు కాలేడు. ఎందుకంటె ఆ విధంగానే అతనుగాని, ఆమెగానీ స్పష్టంగా వ్రాయడం, క్లుప్తంగా వ్రాయడం నేర్చుకుంటారు. 'సబ్'లందరూ కూడా కొంతకాలం విలేఖరులుగా పనిచేస్తేనే గానీ విలేఖరుల పని ఎంత శ్రమతోకూడినదో గ్రహించలేరు.

సహాయ సంపాదకులు వేరే ఉంటారు. కానీ వీరు కొద్దిమందే ఉంటారు. వీరు

సంపాదకీయాలు, ఒక్కొక్కప్పుడు కాలమ్స్ కూడా వ్రాస్తారు. పాఠకులనుంచి వచ్చే ఉత్తరాల పని చూస్తారు. అలాగే బయటి రచయితల వ్యాసాలు, ఇతర రచనలనీ వీరే నిర్వహిస్తారు. సాధారణంగా వీరిలో ఒక సహాయ సంపాదకుడు ఆదివారం ప్రత్యేక శీర్షికల గురించి శ్రద్ధతీసుకుని, ఆ ప్రత్యేకసంచికను తీర్చి దిద్దుతాడు.

ఇక వార్తాసంపాదకుడు వేరే గాజు గదిలో కూర్చొని ఉంటాడు. అతని ఆధీనం లోనే విలేఖరులు, (వారి నాయకుడు ప్రధాన విలేఖరి) ఉపసంపాదకులు, (వారి నాయకుడు ప్రధానఉపసంపాదకుడు) ఉంటారు. సాధారణంగా వార్తా సంపాదకుడే

पहेली का सही उत्तर देने वालों के नाम

एमोफिल ततैया

मजदूर

बाल भारत


मन का संकल्प

एकता का मंदिर

इम्तहान का गोरख धंधा

ఒక వార్తాపత్రికలో బాలల పుట

లెటర్‌ప్రెస్ దినప్రతికలో సంపాదకవర్గ కార్యాలు సూచించే పటం



ఇతర ఊళ్లలో ఉండిపనిచేసే ప్రతినిధుల పనిని పర్యవేక్షిస్తూ ఉంటాడు.

పత్రిక పెద్దదైనకొద్దీ ఈ నిర్వహణా వ్యవస్థ పెద్దదిగా ఉంటుంది. ఉపవార్తా సంపాదకులు, సైన్సు ఎడిటర్లు, బొమ్మల సంపాదకులూ ఉంటారు. కానీ వీరందరూ సంపాదకుడుకి అనుసంధింపబడే ఉంటారు. అతనే వీరి నాయకుడు, సంధానకర్త. పోలికచెప్పాలంటే ఆర్కెస్ట్రాలోని కండక్టర్ వంటివాడు.

ఇక సంపాదకుడికి తప్పనిసరిగా తన స్వంతగది ఉంటుంది. అతను/ఆమె చేసేపని వివిధ పత్రికల్లో వివిధ రకాలుగా ఉండవచ్చు. ఒక పత్రికలో అతను రచనలు చేస్తూ ఉండవచ్చు, నిర్ణయాలు చేస్తూ, సంపాదకీయాలను ఆమోదిస్తూ, సాధారణంగా ఎడిటోరియల్ పేజీని కంట్రోల్‌చేస్తూ, మిగిలిన విషయాలను మిగిలిన వారికి కొంత అధికారాన్ని తన చేతిలో ఉంచుకుంటూనే వదిలిపెడుతూ ఉంటాడు. లేదా అతను ఎక్కువగా ప్రణాళికలు, పథకాల మనిషి అయితే ఎక్కువసమయం పత్రికలోని వివిధ శీర్షికలని, ఏ వార్త ఎలాప్రచురించాలో, ఎలాంటి ప్రముఖ సంఘటనలపై ఎలాంటి అభిప్రాయాల్ని ప్రకటించాలో మొదలైన విషయాల్ని గురించి ఆలోచిస్తూ ఉంటాడు. స్వయంగా ఒక్క పంక్తి వ్రాయడానికి కూడా తీరిక లేకపోవచ్చు అతనికి. ఇది వినడానికి విచిత్రంగానే ఉండవచ్చుగానీ, ప్రపంచ ప్రసిద్ధ పత్రికాసంపాదకులంతా ఎప్పుడూ ఆలోచనల్ని మథిస్తూ, పథకాలు రూపొందిస్తూ, ఇతరులని రచనలకి ఉత్తేజపరుస్తూ కనిపిస్తారు.

4. ప్రెస్‌నుంచి వేడివేడిగా ...

వార్తా పత్రికలకి వెనక ఉండి పనిచేసే వాళ్లెవరు? దీనికి మీరు సులువుగా ఒక్క మాటలో జవాబు చెబుతారు - పాత్రికేయులు అని. మీ జవాబు పాక్షికసత్యం మాత్రమే.

పాత్రికేయులు (జర్నలిస్టులు) పంపిన, లేదా వ్యక్తీకరించిన వార్తల్నీ వ్యాఖ్యల్నీ వ్యాప్తి చేయ్యాలంటే పత్రిక ప్రచురించాలి; యంత్రాలు, ముడిసరుకులు కొనడానికి, అకౌంట్లు నిర్వహించడానికి, పత్రిక పంపిణీకి, మొత్తం వ్యవహారం అంతా నడపడానికి ఒక వ్యాపారసంస్థ ఉండాలి. ఒక వ్యక్తిగానీ, కుటుంబంగానీ, ట్రస్టుగానీ, భాగస్వాముల కూటమిగానీ, లేదా ఒక రాజకీయ పక్షమో, వాణిజ్య సంస్థలో ఎవరో ఒకరు పత్రికకి స్వంతదారు ఉండాలి.

ముద్రణ జరిగే గదుల్లోకి ఒకసారి చూద్దాం. ప్రెస్సులో పనిచేసేవాళ్లు అనేకమంది మనుషులు ఉంటారు. పాత ఉర్దూ పత్రికల్లోనైతే (ఫోటో ప్రింటింగ్ సౌకర్యం ఉన్న కొన్ని కొత్త పత్రికల్లో కూడా) లేఖరులు (అంటే వ్రాయసగాళ్లు) ఉంటారు. వీరు పత్రిక ప్రతి పుటనీ అచ్చువేసే ముందు చేతితో జాగ్రత్తగా, కుదురుగా వ్రాస్తారు. ఇంకా ప్రూఫులు దిద్దే వాళ్లుంటారు. మామూలుగా వీరికి మనం ప్రాధాన్యత ఇవ్వం. కానీ, వాళ్లపనీ చాలా ముఖ్యమైనదే. వారు ఎంత జాగ్రత్తగా ప్రూఫ్‌రీడింగ్ చేస్తే పత్రికలో అన్ని తక్కువ తప్పులు దొర్లుతాయి, ప్రజలకి తాము చదివే విషయాలమీద నమ్మకమూ ఆసక్తి కలుగుతాయి.

పత్రికలకి వార్తలందించే వారినీ, వాటిని పాఠకుల ఇళ్లకు చేరవేసే వారినీ కూడా మనం మరచిపోకూడదు. ఒక్కొక్కప్పుడు ఆ ఇద్దరూ ఒక్కరే అయి



పనిలో నిమగ్నమైన లేఖరి


ఉంటారు. పత్రికకి ప్రధాన కార్యాలయంలో ఉండే విలేఖరులే కాక, జిల్లా కేంద్రాలలోనూ, గ్రామాలలోనూ కూడా కరస్పాండెంట్లు ఉంటారు. వారు వారి వార్తల్ని పోస్టుద్వారానూ, టెలిగ్రాముల ద్వారానూ పంపుతారు. కొందరైతే ఫోనుచేసి కూడా చెపుతారు. వీరంతా పత్రికలో పూర్తి జీతంమీద ఉద్యోగస్తులు కారు. అధ్యాపకులు, న్యాయవాదులు, వర్తకులు అయిఉండి తీరిక సమయాల్లో పాత్రికేయులుగా పనిచేసి కొంత పై సంపాదన చేస్తూ ఉండవచ్చు.

చిన్న చిన్న ప్రాంతాల్లో అయితే పేపర్లు అమ్మే ఏజంట్లు, వార్తలు అందించే ప్రతినిధులూ ఒకరే అవుతూ ఉంటారు. ముఖ్యంగా కేరళలో ఇలా ఉంటుంది. భారతదేశంలోని ఇతర ప్రాంతాలలో కంటే, కేరళలో చదువటం, వ్రాయటం తెలిసినవారు ఎక్కువ. అక్కడ కొన్ని పత్రికలకి మూడు, నాలుగు లక్షలదాకా

అమ్మకాలు ఉంటాయి.

అయితే ఈ రోజుల్లో అంతకంతకీ ప్రత్యేక రంగాల్లో నైపుణ్యం (స్పెషలైజేషన్) పెరుగుతున్నది. పత్రికలోని ప్రతిచిన్న విషయంలోనూ శ్రద్ధ తీసుకుని ప్రతిపుటనూ తీర్చిదిద్దే డిజైనర్లు ఉన్నారు. ఫోటోగ్రాఫర్లూ ఫోటో ఎడిటర్లూ పత్రికలో వెయ్యాల్సిన కొద్ది చిత్రాలను ఎంపిక చేయ్యడానికిముందు కొన్ని వందల చిత్రాలను పరిశీలిస్తారు. విజ్ఞానం, వాస్తు, రక్షణ, పరిసరాలు, విద్య, మతం మొదలైన వాటిలో ప్రత్యేక కృషి చేసిన రచయితలూ కరస్పాండెంట్లూ ఉన్నారు.

లైనోటైపు యంత్రాలు





మేట్రిక్స్

సాంకేతికం

న్యూస్‌రూమ్‌లోని ప్రశాంతతకి చాలా దూరంగా, క్రింది అంతస్తులోని పెద్దహాలులోనో, బేస్‌మెంటులోనో ఉంటుంది ముద్రణాయంత్రం. పెద్ద ఓడలోని ఇంజన్ రూమ్ లాగా, ఒక ఫ్యాక్టరీ లాగానో కనిపించే ప్రెస్సు పూర్తిగా అచ్చుకి సిద్ధమై వచ్చే పత్రిక కోసం ఎదురు చూస్తూ ఉంటుంది.



పెద్దపెద్ద లోహరాక్షసుల్లాంటి యంత్రాలు కనిపిస్తాయి ఈ గదిలో. ఇవే లైనోటైపు యంత్రాలు. ఇది చిన్న ఫౌండ్రీల్లాగో, ఫ్యాక్టరీల్లాగో ఉంటాయి. వీటికి వ్రేలాడుతూ ఉండే సీసపు దుక్కలు కరిగి చిన్నచిన్న వెండిలా మెరిసే సీసపు అచ్చులుగా పోతపొయ్యబడతాయి. ఇది ఎప్పుడు జరుగుతుందంటే ఒక టైపోగ్రాఫు, విలేఖరులు టైపు చేసిన ప్రతిని లైనోటైపు యంత్రం మీద అమర్చినప్పుడు మొదలవుతుంది. ఈ టైపోగ్రాఫు అనేది టైపురైటర్ లాగానే ఉంటుంది. కానీ, ఆపరేటరు దాని మెట్లమీద నొక్కేటప్పుడు మేట్రిక్స్ అనబడే చిన్న దిమ్మలలాంటివి ముందుకివచ్చి, కరిగిన సీసపుధారలకి

తగిలి, పూర్తి లైన్లు రూపొందుతాయి. అందుచేత ఈ పద్ధతికి ఆంగ్లంలో 'లైన్-ఓ-టైప్' అనే పేరు వచ్చింది.


ఇలా సీసపు లైన్లతో నింపిన పళ్లాలను పెద్దలోహపు చట్రంలో బిగిస్తారు. ఇది ఒక పేజీ అవుతుంది. దీని హెడ్‌లైన్స్ లోహంతో తయారైనవి. ఈ విధంగా పూర్తిగా తయారుచేసిన పేజీని 'ఫ్లాంగ్' అనబడే ఒక ప్రత్యేకమైన అట్టమీద ఒత్తిదాని అచ్చుతీస్తారు. ఆ ఫ్లాంగ్ అట్టను కొద్దిగా వంచి దానిలో కరిగిన లోహాన్ని పోస్తారు. చల్లారేక దాదాపు ముప్పయి కిలోల బరువుండే ఈ పలకని ప్రెస్ రోలర్లకి బిగిస్తారు. మరోపక్క కండెలకి వేలాడదీసిన శుభ్రమైన న్యూస్‌ప్రింటు చుట్టలు ఉంటాయి. ఒకసారి దడదడలాడుతూ ప్రెస్ తిరగడం ప్రారంభిస్తే, కాస్త వేగంగా పనిచేసే ప్రెస్సులో అయితే గంటకి యాభై నుంచి అరవైవేల పేపర్లదాకా వచ్చేస్తూ ఉంటాయి.

ఆఫ్‌సెట్ ముద్రణ అనే మరో పద్ధతి ఉంది. దీనిలో ఒక నెగెటివ్ తయారుచేసి దానినుంచి జింకుతోగాని అల్యూమినియమ్‌తోగాని ఆఫ్‌సెట్ ప్లేటు సిద్ధం చేస్తారు. ముద్రణ చెయ్యాల్సిన భాగమంతా నీటితోనో ఇంకే రసాయనంతోనో ట్రీట్ చేస్తారు. అందువల్ల అది సిరాను స్వీకరించడం గానీ, తిరస్కరించడం గానీ చేస్తుంది.


న్యూస్‌పేపర్లని న్యూస్‌ప్రింటు అనే ప్రత్యేక రకమైన కాగితంమీద ముద్రిస్తారు. ఈ కాగితానికి తడిని పీల్చుకునే గుణం ఎక్కువ కావడంవల్ల సిరా త్వరగా ఆరిపోయి, ముద్రణ సమయంలో మరకలు పడదు.

అచ్చు వెయ్యడమే కాకుండా ఇక్కడి యంత్రాలు పత్రికల్ని కత్తిరించడం, కూడదియ్య డం, మడతలు పెట్టడం, దొంతి పెట్టడం కూడా చేస్తాయి.

చాలా శబ్దమూ కోలాహలమూ ఉంటుంది ఇక్కడ. మనుషులు కాగితాల గుట్టల్ని అటూ ఇటూ మోస్తూ ఉంటారు. పనివాళ్లు ఓవరాల్సూ, ఏప్రాన్సూ



వార్తాపత్రిక పేజీ మేకప్



న్యూస్‌ప్రింటు పేపరు రోల్స్



మ్యాట్రిసన్


వేసుకుని సీసపు చట్రాలు మోస్తూ వాటి బరువుకి ముక్కుతూ ఉంటారు.

అయితే పత్రికా ముద్రణ సమయంలో కనిపించే ఈ శబ్దాలు, హడావుడి, చెత్తా చెదారం ఇవన్నీ త్వరలోనే అంతమయి, ఎలక్ట్రానిక్ న్యూస్ రూముల్లోని మెత్తని శబ్దాలు మాత్రమే ఉండే రోజులు త్వరలోనే రానున్నాయి. మన ప్రముఖ వార్తా పత్రికల్లో ఒకటైన ది హిందూ ఫోటో టైప్ సెట్టింగ్ పద్ధతిని, నకలు ముద్రణా విధానాన్నీ అవలంబిస్తున్నది. ఇది రేడియో ఫోటోలాగానే ఉత్పత్తిని సులభతరం, శీఘ్రతరం కూడా చేస్తుంది. ఈ పద్ధతిలో పత్రిక పేజీల ప్రతిబింబాల్ని ప్రధాన కార్యాలయంనుంచి కోయంబత్తూరు, బెంగుళూరు, హైదరాబాదుల్లోని ఇతర కార్యాలయాలకి పంపిస్తారు.

ఇతర దేశాల్లోని ఎలక్ట్రానిక్ విప్లవం పత్రికా ప్రపంచంలో ఇంకా తీవ్రమైన మార్పుల్ని తీసుకొచ్చింది. కొత్త కొత్త విధానాలవల్ల వార్తా పత్రికని ఎంతో తక్కువ శ్రమతో, తక్కువ మానవ వనరులతో, తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో ఉత్పత్తి చేయడం సాధ్యమవుతున్నది. ముప్పయి నిమిషాల్లో

పదిహేను పేజీలు ఎడిట్ చేసి, కంపోజ్ చేసి, ముద్రించి, చదవడానికి సిద్ధంగా మనకి ఇవ్వగలరు. ఈ కృషి అంతటికీ కేంద్రం న్యూస్ రూమే - కాని భేదం ఏమిటంటే అది ఇప్పుడు ఎలక్ట్రానిక్ న్యూస్ రూము. ఇంతకుముందు ప్రధాన ఉప సంపాదకులు, ఉపసంపాదకులు, సహాయ సంపాదకులు, కంపోజిటర్లు, ప్రూఫు రీడర్లూ ఉండేచోట ఇప్పుడు ఆపనంతా ఒకేవ్యక్తి ఇంకా వేగంగా చెయ్యగలడు. ఇప్పుడు జర్నలిస్టు తన ఎలక్ట్రానిక్ టైపురైటర్ని ఫోనుకి అనుసంధించి, తన కధంతా టైపుచేసి, తిన్నగా ఎలక్ట్రానిక్ న్యూస్ రూముకి పంపగలడు. అక్కడ ఒక సబ్ ఎడిటరు దానిని ఒక తెరమీద విశ్లేషించి, తప్పులు దిద్ది, కంపోజ్ చేసే కంప్యూ టరుకు 'ఫీడ్' చేస్తాడు. అది నిముషాల్లో అతనికి ప్రూఫుకాపీని తిరిగి ఇస్తుంది. న్యూస్ ఏజన్సీ సందేశాలుకూడా తిన్నగా కంప్యూటర్ కంపోజింగ్ యంత్రాలకే పంపవచ్చు. విశ్లేషణ కోసరం ఉపయోగించే తెరల్ని విజువల్ డిస్ప్లే






వీడియో టెర్మినల్ టైపుసెట్టింగ్ ఆపరేటర్లు




కంప్యూటర్ విభాగం



టెర్మినల్స్ (దృశ్య ప్రదర్శ కాలు) అంటారు. ముద్రణ, కంప్యూటర్లతో నడపబడే ఫోటోటైపు సెట్టర్ల సహాయంతో జరుగుతుంది. ఇంకా సరికొత్త విధానం ఏమిటంటే, కృత్రిమ ఉపగ్రహాల సహాయంతో పూర్తి పేజీలనే ప్రసారం చెయ్యడం. దీనిని డిజిటల్

పేపరు పేస్టప్





ఫేసిమిల్ ట్రాన్స్‌మిషన్



ట్రాన్స్‌మిషన్, ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌మిషన్ అంటారు. త్వరలోనే కంప్యూటర్లు నడిపే సిరా పిచికారీలు (ఇంక్ జెట్స్) ఖాళీ కాగితం మీదకు ఇంకు జల్లి అక్షరాల్ని ముద్రిస్తే, 'ప్లేట్‌లెస్ ప్రింటింగ్' (ఫలక రహిత ముద్రణ) అనే ఊహ వాస్తవమవుతుంది.

భారతదేశంలోనూ మార్పులు వస్తున్నాయి. కాని మన వార్తాపత్రికలు ఎందరో శ్రామికులకు పని కల్పిస్తున్నాయి. అదీకాక సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశాల్లో అంతగా మనకి 'స్పీడు' అవసరం లేదు.

5. నిర్వహణ

చాలా భారతీయ వార్తాపత్రికల్లో అధికార కేంద్రం ఒక్కటే ఉంటుంది - అంటే మేనేజరూ, ఎడిటరూ ఒకరే అయి, అతనే పత్రికాధిపతి కూడా కావడం జరుగుతూ ఉంటుది.

ఈనాడు పత్రికల ఆధిపత్యంలోనూ, అజమాయిషీలోనూ అనేక విధానాలు ఉన్నాయి. వాటినన్నింటినీ మనం ప్రయత్నించాలి. ముద్రాపకుడు మేనేజరూ నిర్వహించే పత్రికలతో బాటే, పత్రికలో పనిచేసే ఉద్యోగుల సహకారసంఘమే నడిపే పత్రికలు కూడా ఉండవచ్చు.

సంపాదకవర్గం లేనిదే పత్రిక తయారుకాదు. కానీ నిర్వహణ సిబ్బంది లేనిదే అసలు పత్రిక బతకనే బతకదు. ఎన్నో దేశాల్లో వార్తాపత్రికల వెల ఏ కాగితంమీద ముద్రించారో ఆ కాగితం ధర అంతకూడా ఉండదు. ఇదెలా సాధ్యపడుతుందంటే పత్రికలోని స్థలాలను వ్యాపార ప్రకటనల కోసరం అమ్ముతారు. ఈ ప్రకటనలే పత్రిక ఉత్పత్తికయ్యే ఖర్చు భరించడం, పత్రిక నిర్వహణ సిబ్బందికీ సంపాదక సిబ్బందికీ జీతాలివ్వడమే కాకుండా, పత్రిక లాభాలమీద నడవడానికి కూడా తోడ్పడుతాయి.

పత్రిక నిర్వహణ సిబ్బంది ముఖ్య బాధ్యతల్లో ఒకటి వ్యాపార ప్రకటనలు సంపాదించడం. ఈ పని వారు వారి ప్రకటన విభాగంద్వారా చేస్తారు. ఈ ఉద్యోగులు చిన్న, పెద్ద ప్రకటనదార్లను కలిసి, తమ పత్రికని అనేక మంది చదువుతారని, వారు ప్రకటించిన వస్తువులు కొనడానికి జేబులో తగినంత డబ్బు ఉండే సరైన ప్రజలందరికీ తమ పత్రిక అందుతుందనీ చెప్పి ఒప్పించుతారు.

SPORTS

The call of the moun'

Sugar release

Steps to counter Purulia drought

Varsity lifer alleges torture

IA firm on strikers

Police station attacked

tricked by a tout?

Don't let it happen to you. Buy railway tickets from Railway Booking Counters only.

Eastern Railway

Tonight, when you pick up your spoon to eat, remember...

Many children need many friends.

Jubilation Mexico

...world

"My best is behind me"

GREG CHAPPELL tells DAVID McMAHON in an exclusive interview

MOHAMMEDAN SPORTING'S MAIDEN TRIUMPH

Concluding part of West German Sport

$ 5,000 purse for winners of Indian GP

CITY SPORTS

TODAY IN SPORT

STYLISH WORDS ABOUT SHIRTS

Raymond promises that you will never get hot under the collar again.

For Gentlemen who must... Raymond offers a range of elegant sensible shirts. From fabric to fitting it's first class all the way.



A tough line with collars & cuffs





The All New Range of

Raymond's shirts

వార్తాపత్రికలు నిలదొక్కుకుని నడవగలిగేది వ్యాపారప్రకటనల వల్లనే. ఆ ప్రకటనలు మానేస్తే పేపరుధర అయిదు, ఆరు, ఒక్కొక్కప్పుడు పదిరెట్లుకూడా పెంచవలసి వస్తుంది. అప్పుడు ఆ పేపరు కొనగల స్తోమత ఉన్నవాళ్ల సంఖ్య తగ్గిపోతుంది. రష్యా, పోలెండు, చైనా, వియత్నామ్ వంటి సోషలిస్టుదేశాల్లో వ్యాపార ప్రకటనలు అనవసరమని భావించి వాటిని తీసేస్తారు. మరి పత్రిక నిర్వహణ ఎలాగ? ప్రభుత్వమే వార్తా పత్రికల ప్రాధాన్యతని గుర్తించి, వాటికి చాలా నిధులిచ్చి సహాయం చేస్తుంది. అక్కడ పేపర్లకి ప్రైవేటు యాజమాన్యం ఉండదు. ఏదో ఒక సంస్థగానీ, ప్రభుత్వ విభాగంగానీ పత్రికల్ని నడుపుతుంది - అధికార పార్టీ, రైతు సంఘం, సైన్యం, యువజన సంస్థలు, ఇలాంటివి.

ప్రభుత్వాలు ప్రముఖ ప్రకటనకర్తలు. సహజంగానే వాటికి పత్రికలలో ఎంతో పలుకుబడి ఉంటుంది. ప్రకటనల వల్ల జరిగే చెడు ఎక్కువా, మంచి ఎక్కువా అన్నది తేల్చడం కష్టం.

పత్రిక నిర్వహణసిబ్బందికి ఇతర బాధ్యతలుకూడా ఉంటాయి. పత్రిక వెలువడుతున్న నగరంలోనేకాక చుట్టుపక్కల అంతా పత్రిక అమ్మకాన్ని వాళ్లు నిర్వహించాలి. ఇది చాలా కష్టమైనపని, ఎంతో పోటీని తట్టుకోవలసినది. తెల్లవారు ఝామునే, ఇంకా చిక్కటి చీకటి ఉండగానే, పత్రికలతో నిండిన వ్యానులు మూడువందల కిలోమీటర్లవరకు పరుగులు తీస్తాయి.
కొన్ని సమయాలలో టాక్సీలని అద్దెకి తీసుకుంటారు. ఈ వేన్లూ, టాక్సీలూ ఇతర పత్రికల వాహనాల్ని దాటి పరిగెత్తాలని శతవిధాల ప్రయత్నిస్తాంటాయి. దక్షిణాదిన ఒక పత్రిక ఇతర పట్టణాలకి వార్తలందించడానికి విమానాలు వాడేది. స్వంత విమానాలే - మొదట హెరాన్‌లు, తరువాత రెండు ఇంజన్ల డిసి 3 డకోటా విమానాలూ ఉపయోగించేది.

తయారైన పత్రికని కొన్ని ఎంపికచేసిన స్థలాలకి చేరుస్తారు. అక్కడినుంచి హోల్‌సేల్ ఏజంటు వాటిని అందుకుంటాడు. అతను తిరిగి వాటిని చిల్లర ఏజంట్లకి పంపిణీచేస్తాడు. వాళ్లపని వాటిని లెక్కించి, కట్టలుకట్టి, వాటిమీద పేర్లూ, అడ్రసుల్లూ రాయడం. అప్పుడు 'పేపర్ బోయ్' వాటిని అందుకుంటాడు. ఎంతో శ్రమించే అతని జీవితం తెల్లవారి ఏ నాలుగుకో మొదలవుతుంది. చలిఅయినా, ఎండలయినా, వరదలయినా, శెలవు రోజైనా మామూలు రోజైనా తప్పదు. అతను అమ్మే ప్రతి పేపరుకీ అతనికి కమీషన్ ఉంటుంది. కనుక ఆర్జనకి అది కొంత తోడ్పడుతుంది. కానీ పనిమాత్రం చాలా శ్రమతో కూడినదే.

ఐరోపాలో చాలామంది ప్రజలు ఆఫీసుకి వెళుతున్నపుడు ఉదయం ప్రచురణ, ఇంటికి తిరిగి వచ్చేటప్పుడు సాయంకాలం ప్రచురణ న్యూస్ స్టాండ్‌ల దగ్గర కొనుక్కుంటారు. భారతదేశంలో (జపానులోనూ) పత్రికల్ని ఇళ్లకి తెచ్చిస్తారు.

వార్తాపత్రిక అంటే ఎలా ఉండాలి అనే విషయమై ప్రపంచంలో వివిధ అభివృద్ధి స్థాయిలు, వివిధ అభిప్రాయాలూ ప్రచురమై ఉన్నాయి - జపాన్‌లో టెలివిజన్ తెరమీద పత్రికని చదువుకోవడం దగ్గర్నుంచి చైనాలో వార్తాపత్రికల్ని గోడమీద అతికించడం దాకా.

బాగా అభివృద్ధి చెందిన దేశాల్లో పత్రికా ముద్రణను ఒక పరిశ్రమగా అంగీకరించారు. ఉక్కు పరిశ్రమ, రసాయనాలు, బట్టల పరిశ్రమల్లాగానే, భారతదేశంలో మనం ఒక మధ్యస్థ స్థితిలో ఉన్నాం. ఇది ఒక పరిశ్రమ అవును, కాదు - రెండూను. మనకి ఒకవ్యక్తి లేదా కుటుంబం యజమానిగా ఉండే చిన్న పత్రికలూ ఉన్నాయి. వాటిని కుటీర పరిశ్రమల్లాగా నడుపుతారు. అలాగే భారీ పరిశ్రమల్లాగా శాస్త్రీయ నిర్వహణ పద్ధతుల్ని అనుసరించే పెద్దపెద్ద సంస్థలూ ఉన్నాయి.

6. మంచి వార్తాపత్రిక అంటే ?

ఇప్పుడు మన వార్తాపత్రికకి, దానికి ఉండవలసిన లక్షణాలన్నీ ఉన్నాయో లేదో చూద్దాం. కావాలంటే మీరు దాని మంచిచెడ్డలు తీర్మానించడానికి మార్కులు వేసే పద్ధతి ఒకటి పెట్టుకోవచ్చు.

పత్రిక మొదటిపేజీ దుకాణానికి షోకేసులాంటిది. దాన్ని తీర్చిదిద్దడానికి చాలా సంపాదక నైపుణ్యం కావాలి - ప్రధాన అంశాలు ఎన్నిక చెయ్యడానికి, వాటిని సిద్ధ పరచడానికి, ప్రదర్శించడానికి, అవన్నీ చక్కగా ఆసక్తికరంగా వ్రాయబడేటట్టు చూడడానికీను, నగరంలో ఒక పోటీపత్రిక ఉంటే మొదటిపేజీ దానిలా ఉండకుండా జాగ్రత్తపడాలి. అంతేకాకుండా పత్రిక ప్రత్యేకత అంతా న్యూస్ ఏజన్సీలు సమకూర్చే మామూలు విశేషాల్ని ప్రచురించడంలో లేదు, వీలయితే కొత్త కధని అన్వేషించి, సంపాదించి, అనాటి ఆ ప్రధాన అంశానికి సరికొత్త రూపురేఖలు కల్పించడంలో ఉంది.

వార్తాపత్రిక అంటే వార్తలు ప్రచురించాలి. ఆ ప్రచురించడం పక్షపాతబుద్ధిని ప్రదర్శించ కుండా, క్లుప్తంగా, సూటిగా ప్రచురించాలి. ఎక్కడ ముద్రణ జరుగుతున్నదో ఆ పట్టణపు విశేషాలన్నిటినీ కలుపుకోవాలి. - తరువాత ఆ ప్రాంతం, రాష్ట్రం, ఆ వెనుక ప్రపంచ వార్తలు, అయితే స్థానిక వార్తలు ప్రచురించినంతగా ప్రపంచవార్తలు ప్రచురించడం కష్టం. కాని అన్ని రకాల విశేషాలకీ న్యాయమైన మిశ్రమం జరగాలి. న్యాయం అంటే పాఠకులు ప్రపంచంలో జరిగే శాంతి, యుద్ధం, శాస్త్ర సాంస్కృతిక రంగాల్లో మానవ

The Telegraph

INSIDE

Vanaspati Jains: THE LAST FRAUD
Seema Mustafa

LOOK
KINGDOM OF THE GODS
Desmond Doig on Taking toothaches to a God

IN COLOUR
Moon Moon Sen: Shooting star

EXCLUSIVE
Mohinder Amarnath & Asif Iqbal report on all India vs Pakistan matches



IN BRIEF

64 massacred in Shouf mountains

Police fire on Pune syces

C. America accord

Nirankari shot

Mao forgotten

PM wants phone complaints probed

Hyderabad quiet

COLOUR MAGAZINE

Solar array opened

Insat back in form

Rains disrupt Jammu trains

Radioactive source found in 4 parts



India shifting blame, says Pakistan

Zia's motorcade stoned in Sind

Kamaraj Congress to merge with Janata

Lanka judges fail to take oath

Basu in Delhi

UN vote put off, setback to US

Reagan to attend UN summit

Assam rasta roko partial, 100 arrested

Power cut affects TV

NEPAL

Offers the best holiday bargain

Honey Holidays

‘ద టెలిగ్రాఫ్’ మొదటి పేజీ

పురోభివృద్ధి వంటి ప్రధాన సంఘటనల గురించి నిత్యం తెలుసుకుంటూ ఉండాలనే సదుద్దేశ్యం. ఇది ఏమంత సులువుకాదు. ఎందుకంటే వార్తల్ని సంపాదించడం ఖర్చుతో కూడుకున్న పని. పత్రికకి ప్రతినిధులు ఉండాలి, కనీసం పార్ట్‌టైమ్ పనిచేసే వాళ్లయినా, లేదా పత్రిక మంచి న్యూస్ ఏజన్సీలో సభ్యత్వమైనా సంపాదించాలి. ఒకరో అనేకులో ఫీచర్లు వ్రాసే రచయితలు ఉండాలి.

తరువాత పరిశీలించవలసిన అంశం విషయ వివరణ. నేటి ప్రపంచ సమస్యలు, దేశ సమస్యలు ఎంతో జటిలంగా ఉండడం చేత, వార్తల్ని ప్రచురించడమే కాకుండా వాటిమీద వ్యాఖ్యల్ని చేయడం కూడా వార్తాపత్రికల ప్రధాన బాధ్యత అవుతున్నది. దీనివల్ల పాఠకుడు ప్రపంచ పరిస్థితుల్ని అవగాహన చేసుకొని, వాటిపై తన స్వంత అభిప్రాయాలు ఏర్పరచుకోవడానికి అవకాశం కలుగుతున్నది.

చాలా పత్రికలకి ఎడిటోరియల్ పేజి ఉంటుంది. ఇది సాధారణంగా అభిప్రాయాలు వ్యక్తీకరించే స్థలం. ఇక్కడ పత్రిక తన స్థానం ఏమిటో, తన భావాలు ఏమిటో సంపాదకీయాల ద్వారా వెలిబుచ్చుతుంది. ఉత్తమ సంపాదకీయాలు ఎప్పుడూ సరళమైన శైలిలో, సుబోధకంగా ఉంటాయి. ఒక పత్రిక దృక్పధంతో మనం అంగీకరించకపోవచ్చు, కానీ మనని ఆలోచింపజేసి ఒక నిశ్చితాభిప్రాయానికి రావడానికి దోహదం చేసిందంటే ఆ పత్రిక కృతకృత్యమైనట్టే.

సంపాదకీయాలే కాక పత్రికలో ఇంకా అభిప్రాయాలు ప్రకటించే ఇతర శీర్షికలు కూడా ఉండవచ్చు. ఈ శీర్షికల్ని పత్రికకి చెందిన వ్యక్తులే వ్రాయవచ్చు, లేదా బయటనుంచి నిష్ణాతులెవరైనా వ్రాయవచ్చు. ఇందులో వారు వ్యాఖ్యానాలే కాక ప్రకటించబడ్డ వార్తలని గురించి ఇతోధికమైన వివరాలుకూడా ఇస్తూ ఉంటారు.

चीनी नामों के गलत उच्चारण

विदेशी नामों को हिन्दी (देवनागरी लिपि) में लिखते समय बहुधा अंग्रेजी का अनुसरण किया जाता है जो सिद्धान्ततः गलत है। चीनी नामों का देवनागरीकरण भी अंग्रेजी के अनुसार किया जा रहा है जिसके कारण चीनी नाम हिन्दी में बहुत अधिक विकृत हो गए हैं। उदाहरण के लिए, पेईचिङ, तङ, चाओ को क्रमशः पीकिंग, देंग, चाओ लिखा जा रहा है। कितना अधिक अन्तर है। दूरदर्शन में भी यही भ्रष्ट उच्चारण सुनने को मिलता है।

यदि केवल इतना ध्यान रखा जाए कि चीनी भाषा में केवल अघोष अल्पप्राण तथा अघोष महाप्राण ध्वनियां होती हैं और घोष ध्वनियां (अल्पप्राण तथा महाप्राण दोनों) नहीं होती हैं तो चीनी भाषा का ज्ञान न होते हुए भी बहुत-सी अशुद्धियों से बचा जा सकता है, अर्थात चीनी नामों में प्रयुक्त अंग्रेजी वर्णमाला के 'बी', 'डी', 'जी' वर्णों के स्थान पर हिन्दी में 'प', 'त', 'क' लिखना चाहिए, तथा 'पी', 'टी', 'के' के स्थान पर 'फ', 'थ', 'ख' लिखना चाहिए। इसके अतिरिक्त, 'एक्स' के स्थान पर 'श' तथा 'जेड' तथा 'एच' के संयुक्त रूप के स्थान पर 'च' लिखा जाना चाहिए।

अन्य भाषाओं के नामों को यथासंभव सही-सही लिखना भी उतना ही आवश्यक है जितना कि वर्तनी के अन्य नियमों का पालन।

—हेम चन्द्र पांडे
डाई-८१ हौज खास
नयी दिल्ली - १६

रावली पुल के न खुलने से रोष

बिजनौर के पास गंगा पर निर्मित रावली बैराज जून ८६ में बनकर तैयार हुआ। पिछले दिनों जिलाधिकारी बिजनौर ने पुल को अनौपचारिक रूप से खोलने की घोषणा भी की थी लेकिन उसका भी कुछ नहीं हुआ। २५ करोड़ रुपए की लागत से बना यह पुल पिछले तीन महीने से उद्घाटन की प्रतीक्षा कर रहा है। सामान्य टोल से ही इस पर २० लाख रु प्रतिमाह की हानि हो रही है। पिछले ८ महीने से सा. नि. वि. ने भी लिंक मार्ग पर काम बन्द कर रखा है।

चिट्ठियां

हैदराबाद में दंगे

श्री सिद्दीकी का यह कहना (नभा ९ अक्तूबर) बिल्कुल सही है कि कुछ मुसलमान अपने को राष्ट्र की मुख्य धारा में नहीं मिला पाये हैं। हिन्दू-मुस्लिम साम्प्रदायिक दंगे सिर्फ उन्हीं क्षेत्रों में क्यों होते हैं, जहां मुसलमान आबादी में हिन्दुओं से अधिक होते हैं। क्या कारण है कि दंगे सिर्फ अलीगढ़, मेरठ, मुरादाबाद, हैदराबाद और श्रीनगर आदि में ही होते हैं, नयी दिल्ली, बम्बई और चंडीगढ़ में नहीं जहां मुसलमान आबादी में कम हैं। पाकिस्तान में भी तो हिन्दू रहते हैं, जिनकी संख्या सिर्फ लाखों में है। वे तो वहां राष्ट्र की मुख्य धारा में मिल कर रहते हैं।

जब-जब भारत-पाकिस्तान क्रिकेट या हाकी मैचों में पाकिस्तान की टीम विजयी होती है, भारत में बसे, मुख्य धारा में न मिल सकने वाले मुसलमान, अपने-अपने घरों में दिये जलाते हैं तथा मिठाइयां बांटते हैं।

कुछ मुसलमान अपने को राष्ट्र की मुख्य धारा में न मिला कर

ఒక హిందీ వార్తాపత్రికలో పాఠకుని లేఖ

ఇది అభిప్రాయాల సంగతి. ఇంకా 'వ్యాఖ్య' ల విషయం మనం పూర్తి చెయ్యలేదు. పత్రికలో నిజంగా ప్రధాన భాగాల్లో ఒకటి పాఠకుల ఉత్తరాన్ని ప్రచురించే భాగం. వీటినిబట్టి పత్రిక తన పనితీరుని సమీక్షించుకోవచ్చు. అధికారంలో ఉన్నవాళ్లు (ప్రభుత్వం, విశ్వవిద్యాలయాలు, పురపాలక సంఘాలు, మొ॥నవి) ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసు కోవచ్చు. చాలా దేశాల్లో వస్తున్న ఆసక్తికరమైన మార్పు ఏమిటంటే ఎన్నో పత్రికలు పాఠకుల అభిప్రాయాలు ప్రకటించడానికి ఎక్కువ స్థలాన్ని కేటాయిస్తున్నాయి.

ఒక పత్రికయొక్క స్వభావాన్ని, జీవ లక్షణాన్నీ అంచనా వెయ్యాలంటే దాని ఎడిటోరియల్ పేజీని పరీక్షించడం ఒక పద్ధతి. సంపాదకీయాలు మందకొడిగానూ, నిస్తేజంగానూ ఉండి, వ్యాసాలు బరువుగా, విసుగెత్తించేలా ఉండి, ఉత్తరాలన్నీ బస్సుల రాకపోకల వంటి సమస్యల గురించే అయితే ఎడిటోరియల్ పేజీ విసుగనిపించి పాఠకులు వెంటనే పేజీ తిప్పేస్తారు.

ఇక వినోద విభాగానికొద్దాం. వార్తా పత్రికలంటే కేవలం యుద్ధాలు, విప్లవాలు, మంత్రుల ఉపన్యాసాలు, ధరలు హెచ్చడం వంటి విషయాల గురించే కాదు కదా! వార్తా పత్రికలు ప్రజా జీవనాన్ని ప్రతిబింబించాలి, దానిలోని ఆటాపాటా, విషాదము వినోదమూ కూడా పత్రికల్లో కనబడాలి. నగరంలో ఉన్న సినిమాలు, నాటక ప్రదర్శనలు, ఇతర వినోద కార్యక్రమాలు, ఎగ్జిబిషన్లు మొదలైన

ఒక ఇంగ్లీషు వార్తాపత్రికలో చలనచిత్ర ప్రకటనలు

Kiwis hold Pakistan

Australia beat Spain

Romania lead in team event





US relay quartet thwarts Gross



Stylish Brazil sound warning

What's on at LA



ఒక దినపత్రికలో క్రీడావార్తల పుట

వాటిగురించి వార్తాపత్రిక సమాచారాన్నందించాలి. అందులో రేడియో, టెలివిజన్ కార్యక్రమాల వివరాలు, వీలైతే సలహాలూ సూచనలూ కూడా ఉండాలి.

అయితే వినోదం అంటే ఇవేకాక ఇంకా చాలా ఉంది - తోటపని, మోటారింగు, బ్రిడ్జి ఆట, విహారయాత్రలు మొదలైనవెన్నో ఉంటాయి. మంచి పత్రికలో వీటిలో అన్నిటికైనా, కొన్నిటికైనా ప్రత్యేక విభాగాలుండాలి. వాటిని రాజకీయ విషయాలకు దూరంగా, స్వేచ్ఛగా నిర్వహించాలి.

హిందీ, బెంగాలీ, గుజరాతీ, తెలుగు ఇంకా మరికొన్ని భాషలలో పత్రికలు సాహిత్యానికి చాలా ప్రాముఖ్యతనిస్తాయి. కవితలు, కథానికలు, ఎంతో సాహిత్య విమర్శాన్ని ప్రచురిస్తాయి. వీటి వారాంతపు అనుబంధాలలోనే ఎందరో యువ రచయితలు మొదటిసారిగా వెలుగు చూస్తారు.

ఇక క్రీడలు. లక్షలాది ప్రజలకి క్రీడల్లో ఆసక్తి ఉంది - యువకులే కాదు, మధ్యవయసువారు, స్త్రీలూ పురుషులూ కూడా. అంతేకాకుండా ఈ రోజుల్లో క్రీడలంటే అథ్లెటిక్స్, విలు విద్యలనుంచి, ఫుట్‌బాల్, హాకీ, క్రికెట్‌లను కలుపుకొని, షూటింగ్, వెయిట్ లిఫ్టింగ్, పడవ నడపడం, గోల్ఫ్ వరకు అనేక విధాలు. అందుచేత మన 'మార్కు'ల్లో క్రీడలకి ఎక్కువే కేటాయించాలి - క్రీడల్ని ఎలా వర్ణిస్తున్నారు, ఎన్ని రకాల ఆటల్ని కవర్ చేస్తున్నారు, ఆటలో నేర్పు పెంపొందించుకోవడానికి తరుచుగా సూచనలిస్తున్నారా లేదా-వీటన్నిటికీ.

మరికొన్ని మార్కులు కేటాయించవలసిన విషయం ఇంకొకటి ఉంది - మన భారతీయ వార్తా పత్రికలు దీని విషయమై ఏమీ చెయ్యడం లేదు - అది డబ్బు గురించి. ప్రజలకి వారి సొమ్ముని ఏం చెయాలి, ఎందులో పెట్టాలి, జీవితభీమా ఎందుకు చెయ్యాలి, పదవీ విరమణకి, అనారోగ్యానికి, వృద్ధాప్యానికీ ఎలా సిద్ధపడాలి మొదలైన విషయాల గురించి వార్తాపత్రికలు సమాచారాన్నందించి సహాయపడాలి. ఇవన్నీ సరళంగా, స్పష్టంగా వ్రాయబడి ఖచ్చితమైన సలహాలనిస్తూ ఉండాలి. దేశంలో మూడు ఆర్థికపరమైన దిన పత్రికలు (ది ఎకనామిక్ టైమ్స్, ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్, బిజినెస్ స్టాండర్డ్) వెలువడుతున్నా, అవి ప్రభుత్వం వ్యాపారమూ, పరిశ్రమల రంగంలో తీసుకునే నిర్ణయాలు, చేసే ప్రకటనల గురించి, వాటిపై వచ్చే ప్రతిచర్యల గురించీ వార్తలకే పరిమితమై ఉంటున్నాయి.

ఇంకోలా చెప్పాలంటే, పత్రికని అంచనా వెయ్యాలంటే ప్రజాజీవనంతో బేరీజు

వేసి చూడాలి. సగటు భారతీయుడికి ముఖ్యమైన విషయాలు ఏవో ఒక పట్టిక తయారుచేయండి. దాన్ని పత్రికల్లో ప్రచురించబడే అంశాలతో సరిపోల్చి చూడండి. ముఖ్యంగా ఆదివారం పత్రికలు, ఎందుకంటే ఆరోజు ప్రజలకి చదవడానికి తీరుబడి ఉంటుంది. పత్రికలు అనుబంధ సంచికల్ని ప్రచురిస్తాయి. (కొన్ని పత్రికలు వీటిని 'మేగజైన్'లని పిలుస్తాయి) అన్ని రంగాల విశేషాలనీ కవర్ చెయ్యడానికి ప్రయత్నిస్తాయి.

ఆఖరుగా ఫోటోలు. ఇతర చిత్రాలూ కూడా విలక్షణంగా ఉండాలి. కొన్ని పత్రికలు ఆకర్షణీయమైన లే-అవుట్లతో ప్రయోగాలు చేస్తున్నాయి కాని, మొత్తంమీద డిజైన్లు, చిత్రాల స్థాయి నిరుత్సాహకరంగానే ఉంటున్నది. ఎన్నో పత్రికలు ఆఫ్‌సెట్ ముద్రణా సౌకర్యాన్ని ఉపయోగిస్తున్నా, దీనివల్ల ముఖపత్రం, లోపలి పేజీలుకూడా చాలా బాగుపడినా, ఇంకా పరిస్థితి అలాగే ఉంది.

7. పత్రికా రంగం స్థితిగతులు

ఇంతకీ మన భారతదేశంలో పత్రికల యథార్థస్థితి ఎలా ఉందో చూద్దాం. మన పత్రికలు రాజకీయాలనే ఏకైక విషయానికే అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నాయి. దానికే పేజీలకొద్దీ జాగా వ్యయం అవుతున్నది. క్రీడారంగానికి బాగానే ఆదరణ ఉన్నది కాని, ఇంకా తగినంతలేదు. చాలా దేశాల్లోలాగే మనకీ; ఏవో కొన్ని వారపత్రికలు తప్ప, కేవలం క్రీడలకు అంకితమైన దినపత్రికలు లేవు. ప్రయాణ, ఆర్థిక, ఆరోగ్య సంబంధమైన ఇతర విషయాలు అంతంత మాత్రం. నిజానికి విరామ సమయం, దాన్ని సద్వినియోగం చేసుకోవడం మీదా మన పత్రికలు బాగా దృష్టి కేంద్రీకరించడం లేదు.

మన వార్తాపత్రికలు చాలా వాటికి రాష్ట్ర రాజధానుల్లోనే ప్రతినిధులు కూడా లేరు. కొన్ని సమయాల్లో ముఖ్య మహానగరాలు నాలుగింట్లో- కలకత్తా, బొంబాయి, మద్రాసు, ఢిల్లీ కూడా ఉండరు. అందుచేత ఇతర రాష్ట్రాల వార్తలు చాలా తక్కువగా ఉంటాయి. ప్రపంచ వార్తల సేకరణ అశ్రద్ధగాను, అసమగ్రంగాను ఉండి, వ్యాఖ్యగానీ వివరణగానీ ఏమీ ఉండదు.

ఇంతకుముందు చెప్పిన సాహిత్యాభినివేశం కాక, మన భాషా పత్రికల్లో కొట్టవచ్చినట్టు కనబడే మరో అంశం సినిమాలు. నిజానికి భారతదేశపు సాధారణ పౌరుడి భావనల్లో చాలా భాగం సినిమాలతోనే నిండి ఉంటాయి. అందుచేత మన పత్రికలు కూడా సినిమా తారలను గురించిన కబుర్లు, వారి ఫోటోలు, నిర్మాణంలో ఉన్న సినిమాల వివరాలు మొదలైనవాటికి చాలా చోటు వినియోగిస్తారు.

అదేకాక మన దేశంలో సరైన శిక్షణ లేకపోవడంవల్ల వార్తా పత్రికల స్థాయి అనేక దశల్లో ఉంటున్నది. కొన్నేళ్ళ క్రిందటి వరకు జర్నలిజం బోధించే సంస్థలే బొత్తిగా లేవు. ఉద్యోగస్తులు స్వయంగా పని నేర్చుకోవలసి వచ్చేది. తగినంత శిక్షణ లేకపోవడం నిజంగా శోచనీయం, ఎందుకంటే ప్రజల ఆలోచనలమీద ఈ మాస్‌మీడియా ప్రభావం చాలా బలంగా ఉంటుంది. బ్రిటన్‌లోనూ, ఫ్రాన్సులోనూ అయితే పత్రికా పరిశ్రమే శిక్షణకయ్యే ఖర్చులు భరించాలని చట్టాలు కూడా ఉన్నాయి. (రష్యా, పోలెండు, తూర్పు జర్మనీ, హంగరీ వంటి సోషలిస్టు దేశాల్లో శిక్షణ దాదాపు అనివార్యం.) చాలా చక్కగా నిర్వహింపబడుతుంది కూడా.

అయితే రకరకాల పత్రికలు పాఠకుల వివిధ అవసరాలకు అనుగుణంగా ఉండాలి - ఒక దుకాణదారుకి క్రికెట్ అంటే ఆసక్తి ఉండవచ్చు, అందుచేత క్రీడావార్తలు ప్రముఖంగా ఉండే పత్రికే కొనాలనుకుంటాడు. మరొక ఆర్థికవేత్తకి ఆర్థిక సంబంధమైన వార్తలూ, వ్యాసాలూ కావాలి. అందుచేత పత్రిక ఎవరికోసరం ఉద్దేశించబడిందో ఆ పాఠకుల అవసరాలకు తగినట్టుగా వార్తల్నీ ఫీచర్లనీ ప్రచురించాలి. ఈ విభేదాలు ఇలా ఉన్నా, ప్రతి పత్రికా వార్తలందించడంలో మట్టుకు ఖచ్చితంగాను, పక్షపాత రహితంగానూ ఉండాలి. అభిప్రాయాలు ఆలోచనా పూర్వకంగా, ఆమోదయోగ్యంగా ఉండాలి.

ఇప్పుడు మీకు పత్రికల బాగోగుల్ని ఎలా నిర్ణయించాలో, ఎలా విమర్శించాలో తెలిసింది కనుక, వాటిని సూక్ష్మంగా పరిశీలించండి. అవి మీ మార్కుల ప్రకారం తక్కువ స్థాయిలో ఉన్నాయనిపిస్తే విమర్శించడానికి సందేహించకండి.

తరుచుగా ఎవరో ఒకరు 'ఎల్లో జర్నలిజం'ని ఖండించారని వింటూఉంటాం. ఇదేమిటంటే దుష్ట పత్రికా రచన, అపాత్ర పత్రికా రచన, బాధ్యతారహిత పత్రికా రచన. కాని ఈ పదాన్ని మనం జాగ్రత్తగా పరిశీలించాలి. సాధారణంగా ఒక



ಹೊಸ ಹೆಸರಿನೊಡನೆ ವಲಸೆ



ರಂಗೇರಿದ 'ರೌಡಿರಾಜ'ನ ಬಣ್ಣದಾಟ



ಸಿನಿಮಾ......ರಂಜನ

ಈಗ ಜ್ಯೋತಿಲಕ್ಷ್ಮಿ ಮೇಲೆ ಕಣ್ಣು







ಚಿತ್ರ ದರ್ಶಿ



ఒక కన్నడ పత్రికలో చలనచిత్ర, నటీనటుల వార్తల పుట

রাজবধূ

আবার

বিশ্বরূপায়

বিলাস চক্রবর্তী

সাধু ও শয়তান

জনতা অপেরা

"রক্তাক্ত মাকড়সা"

লোকনাট্য
লোকনাট্যই —
তার বৈশিষ্ট্য প্রয়োগে,
বিষয়ে, সৌন্দর্য রচনায়,
গণরুচির সমর্থনে এবং
মনুষ্যের অন্তর-সত্য
উদ্ঘাটনে, সুতরাং
এ-দলের পালা মানেই
চ্যালেঞ্জের অব্যর্থ
শরাঘাত।
লোকনাট্য
গুনলেই কি কম ?
এই প্রশ্নের জবাব
আসছে ৭ সেপ্টেম্বর
দুপুর ১॥টায় স্টারে

জননী

সকলের শুভাগমন হেকে
এমন কি মিথ্যে
রটনাকারীদেরও।
হলেই পাবেন টিকিট।

সুপ্রিয়া দেবী

গরম সার্ভ

পিরামিডের দেশে

ফিরোজা বেগম

রঙ্গিনী

সুরেশ ওয়াদকার
মনোহর ● কৃষ্ণা সিং
নরেন্দ্র কলনাথী

ফারুক শেখ

নিহত নায়ক

তপনকুমার

সুজিত পাঠক

স্বপনকুমার

বিশ্বরূপা থিয়েটারে

সন্ন্যাসী রাজা

বিবর

স্টারে ৬ সেপ্টেম্বর দুপুর ১টায়

সুনীল চৌধুরী

সতী চিত্রাঙ্গদা

'মুক্তি প্রতীক্ষায়'

কৃষ্ণদাসী পদ্মা

অগ্রগামী

মানসিং

বাবুদের বাড়ীর বৌ

নিরঞ্জন ঘোষ-অঞ্জনা ব্যানার্জী

কনকলতা ও ত্রিদিব ঘোষ

কাশী বিশ্বনাথ মঞ্চে

রাজকুমার

বিদ্যাসুন্দর

প্রযোজনা—ভারতী অপেরা

NPTO

উস্তাদ
আমজাদ আলি খান
সুতপা দত্তগুপ্ত
গুরু
কেলুচরণ মহাপাত্র
কলামন্দির

মহাজাতি সদনে

আসছে

ছন্দা চ্যাটার্জী

গন্ধর্ব

আনন্দম

স্টারে

রঙ্গিনী নায়িকা

অনামিকা

স্টারে শুভ উদ্বোধন

মাতৃ বলিদান

রাক্ষসী বেগম

সম্ভবামি যুগে যুগে

তপোবন

আজ মহাজাতি সদনে

সোমবার ১২ই সেপ্টেম্বর
স্টারে

শিল্পীতীর্থ

বিশ্বরূপায়

মা ভবানী

పత్రిక చేత విమర్శించబడ్డ వ్యక్తులే ఆ పత్రికని 'ఎల్లో జర్నలిజం' పేరుతో దూషిస్తారు. ఒక్కొక్కప్పుడు ఒక ప్రభుత్వం కూడా నిశితమైన పరిశోధన చేసిన విలేఖరులెవరైనా తన కార్యకలాపాలను బహిర్గతం చేస్తే, అదికూడా ఆ పత్రికని 'ఎల్లో జర్నలిజం', బాధ్యతారహితమైన పాత్రికేయత అన్న పేర్లతో నేరారోపణ చేయవచ్చు.

'ఎల్లోజర్నలిజం' అంటే సాధారణ అర్థం స్పష్టంగానే తెలుస్తుంది. పత్రికలు జీవితంలోని అవాంఛనీయ విషయాలపై దృష్టి కేంద్రీకరించి, పాఠకుల్ని ఆకర్షించడానికి నేరం, శృంగారం, బీభత్స రసప్రధానమైన కథలూ ప్రచరించినప్పుడు, నేరస్థుల్ని వారి జీవితగాథలు వ్రాయమని, సినిమాతారల వ్యక్తిగత రహస్యాలు చెప్పమని, కొందరికి అడిగిన డబ్బు ఇవ్వకపోతే వారిగురించి అసహ్యకరంగా వ్రాస్తామని బెదిరించినప్పుడు, దానిని ఎల్లో జర్నలిజం అనవచ్చు.

దీనిని అరికట్టడం ఎలా? సరే, అశ్లీలత గురించి, స్వేచ్ఛా ప్రవర్తన గురించీ చట్టాలు ఉండనే ఉన్నాయి. ఇది విపరీతం అనిపించవచ్చుగాని, ఎల్లో జర్నలిజంని పూర్తిగా నిషేధించడం అసాధ్యమే కావచ్చు. అలా తొలగించకూడదేమో కూడా! వాక్ స్వాతంత్ర్యం, విమర్శించే హక్కు దృష్ట్యా దానిని కొంత భరించాలి. కఠినమైన చట్టాలు మరీ ఎక్కువైతే అసలు నిజాయితీతో కూడిన విమర్శకూడా కరువైపోతుంది. బహుశా ఎల్లో జర్నలిజం అరికట్టడానికి ఏకైకమార్గం పత్రికారంగమే కొన్ని సంస్థల్ని నడపడం, అవి పత్రికలమీద నిఘావేసి ఉంచి దారి తప్పిన వారిని శిక్షిస్తూ ఉండాలి. చాలా దేశాల్లో, భారత దేశంలోకూడా ఈ పద్ధతి ప్రయత్నించి చూశారు. కానీ ఫలితం అంతంత మాత్రమే.

8. భవిష్యత్తు

ఇంతవరకు మీరు వార్తాపత్రికల గురించి అనేక విషయాలు విన్నారు కనుక, వాటిని గురించి తెలుసుకున్నారు కనుక, ఇప్పుడు మిమ్మల్ని వేయాల్సిన ప్రశ్న ఏమిటంటే, మీకూ ఓ పత్రికలో చేరి జర్నలిస్టు కావాలని ఉందా?

ఏది ఏమైనా పత్రికారచన అంటే ఒక వింత ఆకర్షణ ఉంది. దాదాపు ప్రతివారం యువకులు నా దగ్గరికి వచ్చి జర్నలిస్టుకావాలని ఉందని చెపుతుంటారు. కానీ జర్నలిస్టుల గురించి మనం ఊహించుకునే చిత్రం - గొప్పగొప్ప వాళ్లతో మాట్లాడడం, పెద్దపెద్ద నిర్ణయాలవైపు ఉండడం, జంబోజెట్లు, చిన్న రెండు ఇంజన్ల విమానాలనీ ఏవో దూరప్రాంతాలకి తీసుకుపోవడం - ఇదంతా వార్తాపత్రికల్లోనూ వాటి ఆఫీసుల్లోనూ పనిచేసే అనేకమంది విషయంలో వాస్తవం కాదు. జర్నలిజం వృత్తిలో పని చాలావరకు శ్రమతో కూడినదీ, వైవిధ్యం లేనిదీను. ఎందుకంటే అందులో తెరవెనుక పనే ఎక్కువ కనుక.

అయినప్పటికీ జర్నలిజం అనగానే దానికొక ప్రత్యేకత ఉంది. వార్తా పత్రికలు నిష్పాక్షికంగా, నిర్భయంగా పనిచేస్తే అన్యాయాలు చేసేవారి మీద కత్తి దూయగలవు. దుర్మార్గాన్నీ, అవినీతినీ బయట పెట్టగలవు. కాని అవి స్వేచ్ఛగా సమాచారాన్నందించేందుకు అనేక అవరోధాలు ఉంటాయి. పత్రికాధిపతులతో సహా ఎన్నో స్వార్థశక్తులు, విషయాలను రహస్యంగా ఉంచాలనుకునే ప్రభుత్వాధికారుల ఒత్తిడి, పెద్ద వ్యాపార గృహాల బలమైన పలుకుబడి,

उपराज्यपाल के आदेश मजाक बने

न नारे मिटे, न पोस्टर हटे

नयी दिल्ली, बुधवार (स)। गत चार अक्तूबर को एक खास आदेश जारी कर उपराज्यपाल ने दिल्ली के सभी सार्वजनिक निकायों को कड़ा निर्देश दिया था कि सार्वजनिक भवनों, पुलों, बसों आदि पर जो पोस्टर या नारे लिखे और लगे हैं, उन्हें दस दिन के भीतर साफ कर दिया जाए। लेकिन उस आदेश के १५ दिन बाद भी बसों और दीवारों आदि पर लिखे नारे या पोस्टर उपराज्यपाल के आदेश की खिल्ली उड़ा रहे हैं।


उपराज्यपाल ने डी. डी. ए., नगर निगम, नयी दिल्ली नगर पालिका, डी. टी. सी. लोक निर्माण आदि विभागों को ये आदेश जारी किए थे। लेकिन उनमें से किसी ने भी उनका पालन नहीं किया। डी. टी. सी. की बसों में लिखे नामों और भद्दे वाक्यों को देखकर तो लगता है कि या तो उसके अधिकारियों ने उस आदेश को पढ़ा नहीं या फिर पढ़ कर रद्दी की टोकरी में फेंक दिया।

नारे तो नारे शादी-ब्याह कराने के विज्ञापन और अश्लील पोस्टर तक आज भी ज्यों के त्यों मौजूद हैं।

उपराज्यपाल का आदेश सभी समाचार पत्रों में पांच अक्तूबर को प्रमुखता से प्रकाशित हुआ था। कल २० अक्तूबर को उसे जारी हुए १५ से भी अधिक दिन हो जाएंगे।

अब सवाल यह उठता है कि जब श्री जगमोहन जैसे अधिकार सम्पन्न उपराज्यपाल के आदेश की स्वर्णीय

(शेष पृष्ठ सात कालम चार पर)



ఒక హిందీ వార్తాపత్రికలో పత్రికా స్వాతంత్ర్యం ప్రకటించే ఒక నమూనా

అంతర్జాతీయ కంపెనీలు, కార్మిక సంఘాలు, వైద్య, ధార్మిక సంస్థలు - ఇవన్నీ పత్రిక దారికి అడ్డురావచ్చు. కాని పత్రికకి ఎప్పుడూ సత్యవ్రతాన్ని కొనసాగించి దుష్టకార్యాల్ని బహిర్గతం చేయడం, ప్రజాసమస్యల్ని ప్రతిధ్వనించడం, వ్యవహారాలని చక్కదిద్దడం, ఈ పనుల్లో ప్రజాగౌరవాన్ని చూరగొనడం చేస్తూనే ఉండవచ్చు. ఈ ఆశే తరతరాలనుంచి పత్రికా రచయితలను నిలబెడుతున్నది.

కాలం గడుస్తున్నకొద్దీ జర్నలిజం కూడా ఇతర వృత్తి, ఉద్యోగాల్లాగే మారిపోతున్నది. ఇది తప్పుదు. ఎందుచేతంటే జర్నలిజం అంటే చాలావరకు వ్యాపారమే. భారీ వ్యాపారం అయ్యే అవకాశాలు చాలానే ఉంటాయి. అయితే యువకులు జర్నలిజం గురించి ఆదర్శప్రాయంగా ఆలోచించడానికి అందులో అవకాశం ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది.

మనదేశంలాంటి పెద్ద దేశంలో ఇంకా ఎక్కువమంది ప్రజలు చదువు, వ్రాత నేర్చుకునే కొద్దీ (ఇప్పుడు మాత్రం ఇది ముప్పై శాతం కంటే ఎక్కువ లేదు) వార్తా పత్రికలకి, వార్తలకీ బాగా కొరత ఏర్పడుతుంది. నూటముప్పయి మిలియన్ల కుటుంబాలుంటే తొమ్మిది మిలియన్ల వార్తాపత్రిలు మాత్రం ముద్రించబడుతున్నాయి ప్రతిరోజూ. ప్రస్తుతం తొంభై ఎనిమిది, తొంభై తొమ్మిది శాతం వార్తాపత్రికలు నగరాల్లోనూ, పట్టణాల్లోనే అమ్ముడయి, చదవబడుతున్నాయి. మన మొత్తం దినపత్రికల్లో దాదాపు సగం కలకత్తా, మద్రాసు, బొంబాయి, ఢిల్లీలలోనే అమ్ముడవుతున్నాయి. గ్రామాల్లో పేపరు చదివేవారు బహుకొద్ది. అందుచేత మనం భారతీయ పత్రికా రచనలో పైపైని మాత్రమే స్పృశించామని స్పష్టమవు తున్నది.

కాని వాస్తవాన్ని తెలుసుకోవడమే మంచిది. జర్నలిజం అనేది మీకు తగిన జీవన విధానమని మీకు నిజంగానూ, గాఢంగానూ అనిపిస్తే తప్ప అందులోకి వెళ్లకూడదు. ఏదో కొన్ని పత్రికలలో తప్ప జీతాలు పెద్దగా ఉండవు. పైగా పనికూడా కష్టం. బాగా పరిశీలిస్తే, ఇంకే పనిలోనూ సంతృప్తిలేకపోతేనే జర్నలిజంలోకొస్తారని తెలుస్తుంది.

అయితే ఒకసారి నిర్ణయం తీసుకుంటే మాత్రం అందులో అంతులేని ఉత్తేజం కనిపిస్తుంది. పనిదినాలకీ శలవుదినాలకీ తేడాయే తెలియదు. ఎంతోమంది ఆసక్తికరమైన మనుషుల్ని కలుస్తాం. ప్రముఖమైన సంఘటనలలో పాల్గొంటాం.

తరుచు ప్రయాణాలు చేస్తాం. ఇవికాక రచనచేసే థ్రిల్ ఉండనే ఉంటుంది. ప్రతిరోజూ ఏదోఒక సాహసకృత్యం - ఎప్పుడు ఏ ఉద్వేగభరితమైన సంఘటన కవర్ చెయ్యాల్సి వస్తుందో!

ప్రజాస్వామిక దేశాల్లో ప్రతివారూ, ప్రభుత్వాలతో సహా, ప్రజలకి దేశంలో ఏం జరుగుతూందో తెలుసుకునే హక్కు ఉందని అంగీకరించారు. వర్తమాన జగత్తు గురించి వాళ్లు పత్రికలలో చదవగలిగి ఉండాలి, టెలివిజన్ తెరమీద చూడగలిగి ఉండాలి. రేడియోలో వినగలిగి ఉండాలి. ప్రభుత్వ విధానాలు ప్రకటించబడి, బహిరంగంగా చర్చించబడాలి. కొన్ని దేశాలు వాటి పార్లమెంటు సమావేశాల్ని కూడా యధాతధంగా ప్రసారం చేస్తాయి. అనేక అభిప్రాయాలకి అవకాశమూ ఉండాలి, వాటికి న్యాయమూ జరగాలి.

ఈ కారణంగా మాస్ మీడియా ఒక ప్రత్యేక భూమిక నిర్వహించవలసి వస్తుంది. ఎలక్ట్రానిక్ మీడియా, టి.వి., రేడియోలు కార్చిచ్చులా వ్యాపించినా, వార్తాపత్రికలు తమ స్థానాన్ని కోల్పోలేదు. అయితే టి.వి., రేడియోలు పత్రికల్ని మార్చెయ్యగలవని, మార్చేశాయని చెప్పవచ్చు. చాలా మార్చేశాయి. వార్తాపత్రికలు ఇంతకుముందుకన్న ఆలోచనాత్మకంగా, ఇంకా వార్తా వ్యాప్తికి అనుకూలంగా, వివిధ పాఠకవర్గాల అవసరాలకు అనుగుణంగా తయారవుతున్నాయి. కాని టి.వి.గానీ రేడియోగానీ పత్రికలను పూర్తిగా స్థానభ్రంశం చెందించలేవు. వార్తాపత్రికలు, అవెంత చిన్నవైనా, ఉద్యమాలు నడుస్తూ ఉండడంలో ఎంతో ప్రముఖపాత్రలు నిర్వహించాయి. మహా పీడక ప్రభుత్వాల పాలనలో కూడా అవి రహస్యంగా నడిచేయి.

అందుచేత పాత్రికేయులది ఎంతో గురుతరబాధ్యత. వాళ్లు విశిష్ట వ్యక్తిత్వాలతో, నిర్భయంగా, న్యాయంగా ఉండాలి. .

Printed at Aravali Printers New Delhi-20